


RNI No. TEL/TEL/2018/76342

# లోకంతీరు

LOKAMTEERU TELUGU DAILY సామాజిక, రాజకీయ దిన పత్రిక

ప్రచురణ : నిజామాబాద్ శనివారం 13-07-2024 ఎడిటర్ : బ్యాగల్ శ్రీనివాస్ సంపుటి : 06 సంచిక : 180 పేజీలు : 4 వెల : రూ 2-00

### ఢిల్లీ హైకోర్టులో బిభవ్‌కు చుక్కెదురు.. ఎందుకంటే..!

ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ స్వాతి మాలివాల్ పై దాడి కేసులో విచారణ ముమ్మరంగా కొనసాగుతున్నది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న బిభవ్ కుమార్ బెయిల్ కోసం ఢిల్లీ హైకోర్టు లో వేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. కోర్టు పూర్వపరాలను పరిశీలించన జస్టిస్ అనూప్ కుమార్ మెండిరట్ట.. నిందితుడికి ఇప్పటికిప్పుడు బెయిల్ మంజూరు చేయాల్సిన అవసరం లేదని వ్యా?ఖ్యానించారు.కాగా, కేసు దర్యాప్తు పూర్తయినందున తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ బిభవ్ కుమార్ ఢిల్లీ హైకోర్టులో బెయిల్ పిటిషన్ వేశారు. ఆ పిటిషన్‌పై న్యాయస్థానం ఇవాళ విచారణ జరిపింది. ప్రస్తుతం బిభవ్ కుమార్ జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. బిభవ్ తనపై భౌతిక దాడికి పాల్పడ్డాడన్న స్వాతి మాలివాల్ ఆరోపణల నేపథ్యంలో ఆయనను మే 18న పోలీసులు అరెస్ట్ చేశారు.

## 16న కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం..



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.ఈనెల 16న హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో జరుగనున్న ఈ సమావేశంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ప్రజాపాలన, ధరణి, వ్యవసాయం, ఆరోగ్యం (సీజనల్ వ్యాధులు), వన మహోత్సవం, మహిళా శక్తి పథకం, విద్య, శాంతి భద్రతల సంబంధిత అశాలు, డ్రగ్స్‌పై చర్చించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడించారు.పన్నుల విసూళ్లలో కఠినంగా వ్యవహరిస్తూ, రాష్ట్ర ఆదాయం పెంచాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో నిర్దేశించిన వార్షిక లక్ష్యంతో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరం జూన్ వరకు వచ్చిన ఆదాయం అంత అశాజనకంగా లేదని అసంతృప్తి వ్యక్తంచేశారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో పొందుపరిచిన వార్షిక లక్ష్యాన్ని చేరుకోవాలంటే, నెలవారీ లక్ష్యాలు నిర్దేశించుకోవాలని సూచించారు.నిర్ణీత ఆదాయ లక్ష్యాలపై ఇకనుంచి ప్రతి నెలా మొదటివారంలో తానే సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. ప్రతి శుక్రవారం ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార సంబంధిత శాఖల లక్ష్య సాధన పురోగతిపై సమావేశమవుతారని చెప్పారు. రాష్టానికి ఆదాయం తెచ్చిపెట్టే ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, స్టాం పులు, రిజిస్ట్రేషన్లు, రవాణా విభాగాల అధికారులతో సీఎం ఏ రేవంత్‌రెడ్డి.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమా ర, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావుతో కలిసి గురువారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మా ట్లాడుతూ.. రాష్టానికి ఆదాయం తెచ్చిపెట్టే విభాగాలన్నీ నిర్ణీత వార్షిక లక్ష్యాన్ని సాధించేందుకు ప్రయత్నించాలని అధికారులను ఆదేశించారు. ఇసుక, ఖనిజ వనరుల ద్వారా వచ్చే ఆదాయం పెరగాలంటే అక్రమ రవాణా, లీకేజీలను అరికట్టాలని సూచించా రు. గత ఆర్థిక సంవత్సరం కంటే ఈ ఏడాది మరిం త ఆదాయం వచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పన్నుల ఎగవేత లేకుండా అన్ని విభాగాలు కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.ఆదాయ వనరులు, పన్నుల వసూళ్ల విషయంలో అధికారులు నికచ్చిగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రధాన ఆదాయ మార్గమైన జీఎస్టీ ఆదాయం పెంచుకోవడానికి కావల్సిన అన్ని చర్యలను వెంటనే చేపట్టాలని సూచించారు. జీఎస్టీ రాబడి పెంపునకు వాణిజ్య పన్నుల శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, పకడ్బందీగా ఆడిటింగ్ నిర్వహించాలని ఆదేశించారు.

పెట్రోలు, డీజిల్‌పై వ్యాట్ ద్వారా వచ్చే ఆదాయం తగ్గిందని, దానికి ప్రత్యామ్నయంగా ఏవియేషన్ ఇంధనంపై ఉన్న పన్నును సవరించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు.రాష్ట్రంలో ఎన్నికల సమయంలో మద్యం విక్రయాలు ఎకువగా జరిగినప్పటికీ ఆదాయం పెరగక పోవడానికి కారణాలను సీఎం రేవంత్‌రెడ్డి ఆరా తీశారు. మద్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని, నాన్ డ్యూటీ పెయిడ్ లికర్‌ను అరికడితే ఆదాయం పెరిగే అవకాశం ఉన్నదని ఈ సందర్భంగా చర్చించారు. డిస్టిలరీల నుంచి మద్యం అడ్డదారి పట్టకుండా నిఘా పెట్టాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఇప్పటికే రాష్ట్రంలో భూములు, స్థిరాస్తుల రేట్లు భారీగా పెరిగాయని, రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ద్వారా వచ్చే ఆదాయం పెరిగేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు పరిమిత కాలం పన్ను సబ్సిడీ అమల్లోకి వచ్చిందని, తిరిగి పన్ను వసూలు చేయడం ద్వారా వాహనాల అమ్మకాలపై ఏమైనా ప్రభావం పడిందా? అన్న అంశంపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

## రైతులకు తాము ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం

**ప్రజాధనం సద్వినియోగం కోసమే ప్రజాభిప్రాయ సేకరణ**
**ప్రజాభిప్రాయాలను అసెంబ్లీలో చర్చించి పథకం అమలు**
**రైతులను రెచ్చగొట్టే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి**
**అర్హులైన రైతులకే పథకాలు అందాలన్నదే మా లక్ష్యం**
**వనపర్తి అభిప్రాయ సేకరణలో మంత్రుల స్పష్టీకరణ**

వనపర్తి,జూలై12 : రైతులకు తాము ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని రెవెన్యూ,సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రజాధనం సద్వినియోగం చేయాలనే రైతు భరోసాపై అభిప్రాయాలు సేకరిస్తున్నామన్నారు. రైతుభరోసాను అసలుసిసలు రైతులకే అమలు చేస్తామని అన్నారు. శుక్రవారం వనపర్తిలో రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ కోసం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులతో కూడిన సబ్‌కమిటీ సమావేశమైంది. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ 'కొందరు నాయకులు, ప్రతిపక్షాలు రైతుభరోసాపై రైతులను రెచ్చగొట్టాలని చూస్తున్నాయి. దీన్ని తిప్పి కొట్టాలి. ప్రతిపక్షాలు కూడా మంచి సూచనలు చేస్తే బేషజాలు లేకుండా వాటిని స్వీకరిస్తాం. రైతుభరోసా స్కీమ్‌పై ఎలాంటి అపోహలు వద్దని, ప్రజాభిప్రాయాలను అసెంబ్లీలో చర్చించి స్కీమ్ అమలు చేస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయ రంగాన్ని, రైతులను కాపాడుకునేందుకే ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు. అందరి అభిప్రాయాలు తెలుసుకునేందుకే రైతు భరోసా సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని రైతుల సంక్షేమం దృష్ట్యా రైతు భరోసా కార్యక్రమాన్ని నిర్దిష్టంగా అమలు చేయాలని లక్ష్యంతో అందరి అభిప్రాయం, సలహాలు, సూచనలు తీసుకొని అన్ని జిల్లాలను క్రోడీకరించి చట్టసభలలో ప్రస్తావనకు తీసుకువచ్చి ఈ అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వనరులు, సంపదను ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి వినియోగిస్తామని, ప్రజలు, రైతులు ప్రత్యక్షంగా, పరోక్షంగా తమ కష్టార్జితం నుంచి చెల్లించిన పన్ను, వివిధ రంగాల ద్వారా ప్రభుత్వానికి సమకూర్చిన ఆదాయం ద్వారా ప్రజల కష్టానికి న్యాయం చేస్తామని అన్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతు సంక్షేమం కోసం స్పష్టమైన కార్యచరణతో ముందుకు వెళదామని అన్నారు. రైతు భరోసా పథకంలో రైతులకు లబ్ది చేకూరే విధంగా రైతులు, శాస్త్రవేత్తలు, వివిధ రంగాలలో నిపుణులు, వివిధ వర్గాల వారి అందరి అభిప్రాయాలు, సూచనలు తీసుకొని రైతు సంక్షేమం దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు, మేధావుల అభిప్రాయం మేరకే రైతుభరోసా అమలు చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే సాగుకు పనికిరాని భూములకు రూ. 25 వేల కోట్ల రైతుబంధు ఇచ్చి నిధులు దుర్వినియోగం చేశారన్నారు. సీఎం మనసులో రైతుల పంటలకు బీమా ఇచ్చే ఆలోచన ఉందన్నారు. మద్దతుధర అందించి రైతులకు మేలు చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. ప్రజల ఆలోచనను పరిగణలోకి తీసుకుని రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రజా రంజకంగా పాలన సాగించడం జరుగుతుందని, చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగపడే విధంగా రైతు భరోసా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

వ్యవసాయ క్షేత్రంలో కష్టాలకు ఓర్చి, చెమటోడ్చి పంట పండించే రైతుకు ప్రాధాన్యత నివ్వడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా అమలు చేయడంలో ప్రతి ఒక్కరి అభిప్రాయానికి ప్రాధాన్యత ఇస్తామని, అందరి అభిప్రాయాలను క్రోడీకరించి సముచిత ప్రణాళిక ద్వారా రైతు సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం నుండి ఏ కార్యక్రమం చేపట్టిన ప్రజా క్షేత్రంలో సూచనలు, సలహాలు తీసుకొని ప్రజల సమ్మతితో అమలు చేయడం జరుగుతుందని, ప్రజాధనాన్ని ప్రజలకు ప్రతినిధులుగా న్యాయబద్ధంగా అర్హత గల ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.దాదాపు 96 శాతం ఉన్న సన్న, చిన్న కారు రైతుల అభివృద్ధి దిశగా ప్రభుత్వం పని చేస్తుందని, వ్యవసాయంపై జీవనం సాగిస్తున్న రైతుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రజలు అందించిన సలహాలు, సూచనలు, అభిప్రాయాలను అసెంబ్లీలో అధికార, ప్రతిపక్ష పార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రస్తావించి వారి అభిప్రాయాలను సైతం స్వీకరిస్తామని తెలిపారు. వ్యవసాయ భూమిలో కాలు పెట్టి చెమటోడ్చి సాగు చేసే రైతులకు న్యాయం జరిగేలా విధివిధానాలు రూపొందిస్తామని, నిబంధనల ప్రకారం అర్హత కలిగిన సాగు రైతులకు పట్టాలు అందించడంపై ప్రభుత్వం ఆలోచిస్తుందని అన్నారు. రైతులందరికీ సమన్యాయం జరిగే విధంగా చూస్తామని, అభిప్రాయ సేకరణలో పలువురు సూచించిన 10 ఎకరాల పరిమితి, పట్టాదారుకు, కౌలు రైతుకు సమభాగంగా అందించడం వంటి పలు అంశాలను వెల్లడించడం జరిగిందని, అన్ని అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని అసెంబ్లీలో చర్చించి అందరి అభిప్రాయం మేరకు రైతుకు లబ్ది చేకూరే విధంగా రైతు భరోసా అమలు చేస్తామని తెలిపారు.

## బడ్జెట్ సమావేశాల్లో ఎలా వ్యవహరిద్దాం..

**అసెంబ్లీలో బీజేఎల్పీ భేటీ**



హైదరాబాద్: అసెంబ్లీలో బీజేపీ (ఃఏఖ) ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి అధ్యక్షతన సమావేశమయ్యారు. బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చిస్తున్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఎలా ఇరుకున పెట్టాలనే అంశంతోపాటు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం, ఉద్యోగ నోటిఫికేషన్లు, జాబ్ క్యాలెండర్‌పై ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడం వంటి అంశాలు చర్చకు వచ్చాయి. రైతు రుణమాఫీ, పంట పెట్టుబడిసాయం, నిరుద్యోగులపై ప్రభుత్వాన్ని నిలదీయాలనే అంశాలపై ఎమ్మెల్యేలు చర్చిస్తున్నారు.మరోవైపు నేడు కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అధ్యక్షతన పార్టీ రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశం జరుగనుంది. శంషాబాద్ మల్లిక కన్వెన్షన్‌లో జరుగనున్న ఈ సమావేశానికి కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ హాజరుకానున్నారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జులు సునీల్ బన్సల్, తరుణ్‌ఛుగ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, పదాధికారులు, కార్యవర్గ సభ్యులు పాల్గొంటారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు.


## ఢిల్లీ మద్యం పాలసీ కేసు..

**కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీ మళ్లీ పొడిగింపు**

న్యూఢిల్లీ: మద్యం పాలసీ కి సంబంధించిన సీబీఐ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్‌ఆద్మీ పార్టీ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని మరో 14 రోజులు పొడిగించారు. గతంలో విధించిన జ్యుడీషియల్ కస్టడీ ఇవాల్టితో ముగియడంతో సీబీఐ అధికారులు ఇవాళ ఆయనను ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపర్చారు.ఢిల్లీ మద్యం పాలసీ కేసుకు సంబంధించి కేజ్రీవాల్‌ను మరింత విచారించాల్సిన అవసరం ఉన్నందున కస్టడీని మరో రెండు వారాలు పొడిగించాలని కోర్టును సీబీఐ కోరింది. దాంతో కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని మరో 14 రోజులు పొడిగిస్తున్నట్లు సీబీఐ ప్రకటించింది. ఇటీవల ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తీహార్ జైలు నుంచి అర్వింద్ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసిన సీబీఐ.. ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపర్చింది.దాంతో కోర్టు ముందుగా మూడు రోజుల సీబీఐ రిమాండ్ విధించింది. జూన్ 29 నాటికి మూడు రోజుల సీబీఐ రిమాండ్ ముగియడంతో అధికారులు మరోసారి కేజ్రీవాల్‌ను కోర్టులో హాజరుపర్చారు. కేజ్రీవాల్‌ను మరో రెండు వారాలు జ్యుడీషియల్ కస్టడీకి అప్పగించాలని కోర్టును కోరారు. దాంతో కోర్టు జూలై 12 వరకు కేజ్రీ రిమాండ్‌ను పొడిగించింది. ఇవాల్టితో అది కూడా ముగియడంతో సీబీఐ అభ్యర్థన మేరకు జూలై 25 వరకు కస్టడీ విధించింది.కాగా ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇఆ) అధికారులు కేజ్రీవాల్‌ను ఈ ఏడాది ఫిబ్రవరి 19న అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి ఆయనపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ క్రమంలో ఈడీ కస్టడీలో తీహార్ జైల్లో ఉన్న కేజ్రీవాల్‌ను అదే కేసులో జూన్ 26న సీబీఐ అరెస్ట్ చేసింది.

## గాంధీ భవన్‌కు.. తెలంగాణ భవన్‌కు తేడా లేదు


**ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం**
**భాజపా కార్యవర్గ సమావేశంలో కిషన్ రెడ్డి**



హైదరాబాద్,జూలై12: అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో కష్టపడి పని చేసి మంచి ఫలితాలు సాధించిన కార్యకర్తలకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ అమరుల ఆకాంక్షలను నెరవేర్చేది భాజపా ఒక్కటేనని చెప్పారు. గాంధీ భవన్‌కు.. తెలంగాణ భవన్‌కు తేడా లేదని కాంగ్రెస్, భారాసలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదన్నారు. శంషాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర భాజపా విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ హాజరుకాగా.. రాష్ట్రానికి చెందిన మరో కేంద్రమంత్రి బండి సంజయ్, భాజపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. భాజపాకు ఓట్లు, సీట్లు ఇచ్చిన తెలంగాణ ప్రజలకు సెల్యూట్. ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహించిన మల్కాజ్‌గిరి గడ్డపై కాషాయ జెండా ఎగిరింది. ఆయన సొంత జిల్లాలోనూ భాజపాదే ఆధిపత్యం. పార్టీ ఓటు బ్యాంకు 14 నుంచి 35 శాతానికి పెరగడం సాధారణ విషయం కాదు. పదేళ్లు పాలించిన భారాస ఒక్క ఎంపీ సీటు గెలవలేక ప్రజాగ్రహానికి గురైంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ కాలంలోనే ప్రజా విశ్వాసం కోల్పోయింది. ఆ పార్టీ వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చింది. వంద రోజులు దేవుడెరుగు.. ఎనిమిది నెలలు కావస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయలేదు. ఫిరాయింపుల విషయంలో కేసీఆర్ తరహాలోనే కాంగ్రెస్ వెళ్తోందని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారని, ఇప్పటివరకు ఎందుకు చేయలేదని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ నిరంకుశ పాలనపై విద్యార్థులు, మహిళలు పోరాటాలు చేయలని పిలుపునిచ్చారు. బిఆర్‌ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతోందని, రాజకీయ ఫిరాయింపులే అజెండాగా కాంగ్రెస్ పాలిస్తోందని దుయ్యబట్టారు. తెలంగాణను దోపిడీ చేసి ఢిల్లీ పెద్దలకు సూట్‌కేసులు పంపుతున్నారని ఆరోపణలు చేశారు. బిఆర్‌ఎస్ ఓట్లు బిజెపికి పడ్డాయని కాంగ్రెస్ ఆరోపణలు చేస్తుందని, బిఆర్‌ఎస్-బిజెపి ఎప్పటికి ఒక్కటి కాదు అని, కాంగ్రెస్-బిఆర్‌ఎస్ ఒక్కటి అని తెలియజేశారు. బీజేపీ రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశాలు శుక్రవారం ఉదయం ప్రారంభమయ్యాయి. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలే లక్ష్యంగా కార్యవర్గ సమావేశాలు జరుగుతున్నాయి. పార్టీలో చేరికలపై బీజేపీ కార్యవర్గం ప్రధానంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేస్తేనే బీజేపీలో చేర్చుకుం టామని బండి సంజయ్ ఇప్పటికే స్పష్టం చేసిన విషయం తెలిసిందే. సమావేశాలకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్, సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ, పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ అభయ్ పాటిల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శంషాబాద్ మల్లికా కన్వెన్షన్‌లో కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతోన్న సమావేశాల్లో లక్ష్మణ్, బండి సంజయ్, డీకే అరుణ, ఈటల, గరికపాటి తదితరులు పాల్గొన్నారు. అలాగే పదాధికారులు, కార్పోరేటర్లు హాజరయ్యారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత జరుగుతున్న మొదటి కార్యవర్గ సమావేశం ఇది. భవిష్యత్తు ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేసేలా ఒత్తిడి తీసికొచ్చే కార్యక్రమాలపై ఈ సమావేశాల్లో నేతలు దిశానిర్దేశం చేయనున్నారు.

### బిఆర్‌ఎస్ కు మరో దెబ్బ?

హైదరాబాద్: రాజేంద్రనగర్ ఎంఎల్‌ఏ ప్రకాశ్ గౌడ్ నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరనున్నారు. కాగా రేపు శేర్ లింగంపల్లి ఎంఎల్‌ఏ అరికెపూడి గాంధీ కూడా కాంగ్రెస్ లో చేరనున్నట్లు తెలిసింది. ఇక గ్రేటర్ పరిధిలో ఆరుగురు ఎంఎల్‌ఏలు కాంగ్రెస్ పార్టీలో చేరుతారని ప్రచారం జరుగుతోంది. ఏదియేమైనప్పటికీ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ఘోర పరాజయం చవిచూసినప్పటి నుంచి బిఆర్‌ఎస్ కు దెబ్బ మీద దెబ్బ పడుతోంది.



## అరుదైన కేసుల్లో మాత్రమే బెయిల్ ఆదేశాలపై స్టే ఇవ్వాలి: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: బెయిల్ ఆదేశాలపై స్టే ఇవ్వడాన్ని కోర్టులు తగ్గించుకోవాలని, ఎటువంటి కారణం లేకుండా మెకానికల్‌గా స్టే ఆదేశాలు ఉండరాదు అని సుప్రీంకోర్టు తెలిపింది. అయితే అత్యంత అరుదైన కేసుల్లో మాత్రమే బెయిల్ రిలీఫ్‌ను అడ్డుకోవాలని కోర్టు అభిప్రాయపడింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాషితో కూడిన ధర్మాసనం ఓ కేసులో ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. చాలా క్యాజువల్‌గా బెయిల్‌పై స్టే ఇచ్చి, నిందితుడి స్వేచ్ఛను అడ్డుకోరాదు అని ధర్మాసనం తెలిపింది.ఉగ్రవాదం లాంటి కేసుల్లో నిందితులుగా ఉన్నవారిని స్టేతో అడ్డుకోవచ్చు అని, కానీ ప్రతి కేసులో నిందితుడి స్వేచ్ఛను హరించలేమని, ఇది ప్రమాదకరంగా మారుతుందని, అప్పుడు ఆర్టికల్ 21 పరిస్థితి ఏంటని సుప్రీం బెంచ్ ప్రశ్నించింది. మనీల్యాండరింగ్ కేసులో నిందితుడిగా ఉన్న పర్విందర్ సింగ్ ఖురానా వేసిన పిటీషన్‌పై సుప్రీం ఈ తీర్పును ఇచ్చింది. పర్విందర్ కేసులో ట్రయల్ కోర్టు ఇచ్చిన బెయిల్ ఆదేశాలపై ఢిల్లీ హైకోర్టు స్టే విధించింది. దీంతో ఆ నిందితుడు సుప్రీంను ఆశ్రయిం చారు. చాలా క్యాజువల్ పద్ధతిలో బెయిల్ ఆదేశాలపై స్టే ఇవ్వరాదు అని కోర్టులకు సుప్రీం ఆదేశించింది. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై షాక్ వ్యక్తం చేసిన సుప్రీం.. ఒకవేళ ఆ వ్యక్తి ఉగ్రవాది కానప్పుడు, అతనికి స్టే విధించాల్సిన అవసరం ఏమి ఉందని జస్టిస్ ఓకా తెలిపారు.



# సంపాదకీయం

శనివారం 13-07-2024

## జమ్మూలో ఏం జరుగుతోంది...

జమ్ము మళ్లీ నెత్తురోడుతోంది. లోయలో మళ్లీ అలజడి పెరుగుతోంది. గన్‌లు మళ్లీ గ్యాప్ లేకుండా గర్జిస్తున్నాయి. మృతుల సంఖ్య పెరుగుతోంది. ఇంతకీ జమ్మూలో ఏం జరుగుతోంది.. ? ఒక్కసారిగా ఈ వరుస దాడులు పెరగడానికి రీజన్ ఏంటి ?మే 4.. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కాన్వాయ్‌పై దాడి.. ఎంఈ సోల్జర్ విక్కి పహాడే మృతి.జూన్ 9.. రాయిసీలో భక్తుల బస్సులపై దాడి.. 9 మంది మృతి.. 42 మందికి గాయాలు.జూన్ 11.. బదేర్‌వాహ్‌లో దాడి.. ఐదుగురు జవాన్లు, ఓ పోలీసాఫిసర్‌కు గాయాలు.జూన్ 12.. డోడాలోని టెంపరరీ ఆపరేటింగ్ బేస్‌పై దాడి.. ఓ స్పెషల్ ఫోర్సెస్ కమాండోకు తీవ్రగాయాలు.. ఓ ఉగ్రవాది మృతి.జూన్ 26.. డోడాలో ఎన్‌కౌంటర్.. ముగ్గురు జైషే ఇ మహ్మద్ టెర్రరిస్టుల ఏరివేత.ఈ లెక్కలు మొత్తం జమ్ము కశ్మీర్‌కు సంబంధించినవి కావు. జస్ట్ జమ్ములో మాత్రమే ఉగ్రవాదులు సృష్టించిన నరమేధం ఇది. నిజానికి ముందు జమ్ములో ఎక్కువగా ఉగ్రదాడులు జరిగేవి. కానీ ఇప్పుడు జమ్ములో ఎక్కువగా అలజడి సృష్టిస్తున్నారు ఉగ్రవాదులు. దారుణమైన విషయం ఏమిటంటే.. ఒకానొక సమయంలో మూడు రోజుల్లో మూడు దాడులు చేశారు ఉగ్రవాదులు. దీంతో ఔఎం రంగంలోకి దిగింది.. ఇన్వెస్టిగేషన్ ప్రారంభించింది. కానీ.. ఈ దాడులు ఆగలేదు. మళ్లీ 24 గంటల తేడాతో మళ్లీ పలుచోట్ల ఉగ్రవాదుల అలజడి. గత ఆదివారం రాజౌరీలోని ఆర్మీ క్యాంప్‌పై దాడి.. ఓ సోల్జర్ మృతి. ఇది జరిగిన గంటల్లోనే కుల్గాం డిస్ట్రిక్ట్‌లో జరిగిన సపరేట్ ఎన్‌కౌంటర్స్‌లో ఆరుగురు టెర్రరిస్టులను మట్టుపెట్టింది ఆర్మీ. కానీ.. ఆ కాల్పుల్లో ఇద్దరు సోల్జర్స్ కూడా మృతి చెందారు. ఇది జరిగిన తర్వాత ఆర్మీ కాన్వాయ్‌పై దాడి చేశారు. ఐదుగురు జవాన్లు మృతి చెందారు.. ఆరుగురికి గాయాలయ్యాయి.నిజానికి ఇది చాలా సీరియస్ విషయం. ఒక్కసారిగా దాడులు ఎలా పెరిగాయి ? ఉగ్రవాదులు ఎలా సరిహద్దులను దాటి వచ్చారు ? వారికి ఎవరు షెల్టర్ ఇస్తున్నారు? స్థానికంగా సహాయం అందుతుందా ? ఆర్మీ వెహికల్స్ రూట్ మ్యాప్ ఎలా తెలుస్తుంది ? గెరిల్లా వార్ ఫేర్‌లో అంత ఎక్స్‌పర్ట్స్‌గా ఎలా మారారు ? కమాండో తరహా శిక్షణ ఎవరిచ్చారు ? అన్ని ప్రశ్నలే.. అయితే ఈ ప్రశ్నల పరంపర ఇక్కడితో ఆగడం లేదు. ఇప్పుడే ఈ దాడులు ఎందుకు చేస్తున్నారు ? ఈ దాడులతో ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు ? ఇది ఏదైనా డైవర్షన్ ప్లానా ? ఆర్మీ అటెన్షన్ జమ్ముకు డైవర్ట్ చేసి ఇంకేదైనా పెద్దగా ప్లాన్ చేస్తున్నారా ? అనే ప్రశ్నలు ఇప్పుడు బుర్రను తొలిచేస్తున్నాయి.నిజానికి ఉగ్రవాదులు రాటు తేలారు. వారిని ఉగ్రవాదులు అనేకంటే.. స్పెషల్ ఫోర్స్ కమాండో ఎంత ట్రైనింగ్‌తో ఉంటారో.. అలా ఉగ్రవాదుల వ్యూహాలు ఉన్నాయని చెబుతున్నారు ఆర్మీ అధికారులు. జంగిల్ వార్ ఫేర్‌తో పాటు అత్యాధునిక ఆయుధాలను ఉపయోగిస్తున్నట్టు గుర్తిస్తున్నారు. దాడి చేయడం వెంటనే అడవుల్లోకి పారిపోవడం.. వారిని వేటాడటానికి వచ్చిన సైనికులను ట్రాప్ చేసి చంపేసే ఎత్తుగడలు కనిపిస్తున్నాయి. కథువాలో జరిగిన దాడిని చూస్తే ఇది అర్థమవుతోంది. మొదట ఆర్మీ కాన్వాయ్‌లోని డ్రైవర్‌ను టార్గెట్ చేసుకున్నారు. ఆ తర్వాత వెంటనే గ్రనైడ్ వేశారు.. దీని నుంచి తెరుకునే లోపే కాల్పులు ప్రారంభించారు. దీంతో బలగాలకు రియాక్ట్ అయ్యే టైమ్ కూడా దొరకలేదు. ఆ వెంటనే మళ్లీ అడవుల్లోకి పారిపోయారు.కాబట్టి వీరికి పాకిస్థాన్‌లో హైలెవల్‌లో ట్రైనింగ్ ఇచ్చినట్టు క్లియర్ కట్‌గా తెలిసిపోతుందంటున్నారు ఆర్మీ అధికారులు. అంతేకాదు జమ్ము కశ్మీర్ ప్రశాంతంగా ఉండటం దాయాది దేశానికి ఇష్టం లేనట్టు క్లియర్ కట్‌గా అర్థమవుతోంది. ప్రస్తుతంఇండియా గ్రోత్ రేట్ రోజురోజుకు పెరుగుతోంది. దీంతో ఇండియా అన్ని విషయాల్లో ఇంకా సక్సెస్ కాలేదు. దానికి జమ్మునే బెస్ట్ ఎగ్జాంపుల్ అని చెప్పకనే చెబుతున్నారు టెర్రరిస్టులు. అంతేకాదు జమ్ముకశ్మీర్‌లో త్వరలో ఎన్నికలు నిర్వహించాలని చూస్తోంది కేంద్రం. లేటెస్ట్‌గా ప్రధాని మోడీ లోక్‌సభలో కూడా అనౌన్స్ చేశారు. త్వరలో కశ్మీర్‌లో ఎలక్షన్స్ నిర్వహించి తీరుతామని.. ఈ విషయం ఉగ్రసంస్థలకు అస్సలు మింగుడు పడటం లేదు.

## స్టాంపులు, రిజిస్ట్రేషన్లా శాఖను పునర్వ్యవస్థీకరించాలి

### పలు ప్రజా సంఘాలు డిమాండ్

హైదరాబాద్, జూలై 12, (న్యూస్ పల్స్) జిల్లాల పునర్విభజనలో భాగంగా వరంగల్ జిల్లాను ఆరు జిల్లాలుగా విభజించిన తెలంగాణ ప్రభుత్వం స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖను పునర్వ్యవస్థీకరించకపోవడం పరి విమర్శలకు సావిస్తోంది. జిల్లాల విభజన సమయంలో స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖపై అధికారులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం మూలంగా ఆ శాఖ ఇప్పటికే అలాగే ఉండిపోవడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. జిల్లాల విభజన సమయంలో అధికారులకు ప్రజలకు పాలనపరమైన విధానాలకు అనువుగా ఉండే రీతిలో ఆయా మండలాలను ఒక యూనిట్ గా చేసి జిల్లాలో చేర్చడం జరిగింది. అయితే జిల్లాలోని రిజిస్ట్రేషన్ శాఖ ఇప్పటికి మారకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని వాపోతున్నారు.వరంగల్,వరంగల్ పోర్ట్, హనుమకొండ జిల్లా కేంద్రంలో ఉన్న మూడు సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో మండలాల విభజన సక్రమంగా జరగకపోవడం పట్ల ప్రజలు తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా గా ఉన్న సమయంలో ఏర్పాటైన సబ్ రిజిస్టర్ కార్యాలయాల ఏర్పాటు హేతుబద్ధంగా జరగలేదన్న విమర్శలు ఉన్నాయి. ఆ క్రమంలో జిల్లాలోని వివిధ సభ్యుల కార్యాలయాలలో రెండు మూడు ఆ పైన మండలాలు కలిగిన సబ్ రిజిస్టర్ కార్యాలయాలు ఉన్నాయి. వరంగల్ హనుమకొండ జిల్లా కేంద్రంలో ఉండబడిన వరంగల్ రూరల్ వరంగల్ పోర్ట్ హనుమకొండ సబ్ రిజిస్టర్ పరిధిలో ఉన్న మండలాల విభజన సహేతుకంగా, హేతుబద్ధంగా జరగలేదని దాంతో ఆయా మండలాల గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాపోతున్నారు. జనగాం, మహబూబాబాద్, హనుమకొండ, పరకాల , నర్సంపేట తో పాటు ఇంకొన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో ఎక్కువ మండలాలు ఉండడం కొన్నింటిలో తక్కువ మండలాలు ఉండి కార్యాలయాలను నిర్వహణ చేయడం కష్టసాధ్యంగా మారిందని పేరు చెప్పడానికి ఇష్టం లేని అధికారులు అంటున్నారు. వరంగల్ రూరల్ పరిధిలో గతంలో గీసుకొండ సంగేమ్ మండలాలు పూర్తిగా ఉండగా వరంగల్ మండలం సగం గ్రామాలతో ఉండేది. దాంతో వరంగల్ మండల ప్రజలు సుదీర్ఘకాలం హనంకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వెళ్లి రిజిస్ట్రేషన్లు చేసుకోవడం ఆర్థికంగా భారవతమే కాకుండా ప్రయాణానికి తీవ్రంగా ఇబ్బందులు పడవలసి వచ్చేదని ఆవేదన పడ్డ సందర్భాలు ఉన్నాయి. ఈ క్రమంలో ఇటీవల రిజిస్ట్రేషన్స్ స్టాంప్ ల శాఖ వరంగల్ మండలంలోని మిగిలిన గ్రామాలతో పాటు హనంకొండ మండలంలోని కొన్ని గ్రామాలను వరంగల్ రూరల్ పరిధిలోకి చేర్చారు. దీని మూలంగా వరంగల్ పోర్ట్ పరిధిలో ఉన్న ఐనవోలు మండలం పూర్తిగా హన్మకొండ సబ్ రిజిస్టర్ పరిధిలోకి వెళ్ళింది. దాని కారణంగా వరంగల్ పోర్ట్ కార్యాలయం ఒకే మండల పరిధిలో ఉండడం పట్ల పలు విమర్శలకు తావిస్తుందని మండల ప్రజలు వాపోతున్నారు.జిల్లాకో రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటు చేయాలి.జిల్లా ప్రజలకు పాలనపరమైన సౌలభ్యాన్ని అందించాలంటే ప్రతి జిల్లాకు కొత్తగా ఆర్వో ఆఫీస్ ఏర్పాటు చేయాలని ప్రజలు తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇదిలా ఉండగా జిల్లాలు ఏర్పాటు సమయంలో ఆయా మండలాలను ఒక సబ్ రిజిస్టార్ కార్యాలయం కేంద్రంగా మండలాలను ఉంచకపోవటం పట్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లాల విభజన ఎంత సమగ్రంగా జరిగిందో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల ఏర్పాటు సైతం అంతే అసమగ్రంగా జరిగిందన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలో ఉన్న హెడ్ ఆఫీసును పునర్వ్యవస్థీకరించి ఆయా జిల్లాల పరిధిలో ఒక్కో హెడ్ ఆఫీస్ ను ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరిగినట్టుగానే స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖను పునర్వ్యవస్థీకరించి జిల్లాకు రిజిస్ట్రేషన్ హెడ్ ఆఫీస్ ను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. రెవెన్యూ, పోలీసు శాఖను విభాగాలను విభజించినట్టుగానే స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖను విభజించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.అదే విదంగా సబ్ రిజిస్టర్ కార్యాలయాలను నూతనంగా ఏర్పాటు చేసి మండలాల విభజన సాహేతుకంగా జరగాలని జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఒక సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం పరిధిలో ఐదు ఆరు మండలాలు ఉండటం మరో సబ్ రిజిస్టర్ పరిధిలో ఒకటి రెండు మండలాలు ఉండడం పట్ల ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖకు చెందిన అధికారులు వీటిపై దృష్టి సారించి మండలాన్ని ఒక యూనిట్ గా ఆయా సబ్ రిజిస్ట్రేషన్ పరిధిలో ఉండే విధంగా చర్యలు తీసుకొని విభజన చేపట్టడంతో పాటుగా హెడ్ ఆఫీస్ ను ఏర్పాటు చేసి ప్రజలకు పాలనాపరమైన సౌకర్యాలు అందించాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా సబ్వే సర్ కార్యాలయాలలో సిబ్బంది కొరత ఉండడం అక్కడ పనిచేస్తున్న అధికారులపై భారం పడుతుందని పంపుతున్నారు. జిల్లాలోని కొన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న సిబ్బంది ఉన్నారని వారిలో జవాబుదారితనం లోపిస్తుందన్న అనుమానాలు ప్రజల వ్యక్తం చేస్తున్నారు.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ ఉండే విధంగా ప్రభుత్వం సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## మల్లారెడ్డి మాస్టర్ ప్లాన్ ఏంటీ



హైదరాబాద్, జూలై 12 (న్యూస్ పల్స్) తెలంగాణ రాజకీయాల్లో మాస్ లీడర్ ఎవరంటే ఠక్కున గుర్తొచ్చే నేత మాజీ మంత్రి మల్లారెడ్డి. మాస్ మల్లన్నగా అందరూ ముద్దుగా పిలుచుకునే మల్లారెడ్డి తన రాజకీయ జీవితాన్ని కీలక మలుపు తిప్పాలని నిర్ణయించుకున్నారట. స్వతహాగా వ్యాపారవేత్త అయిన మల్లారెడ్డి విద్యాసంస్థల అధినేతగా బాగా ఫేమస్ అయ్యారు. ఇక 2014లో రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి.. తన క్రేజ్ ను మరింత పెంచుకున్నారు. మల్లారెడ్డి అంటేనే ఓ బ్రాండ్‌గా అందరికీ గుర్తిండిపోయారు. 2014లో తొలిసారిగా మల్కాజిగిరి ఎంపీగా గెలిచిన మల్లారెడ్డి? ఆ తర్వాత బీఆర్ఎస్ గూటికి చేరి? రాష్ట్రమంత్రి కూడా అయిపోయారు.ఇక గత ఎన్నికల్లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచినా, బీఆర్ఎస్ ఓడిపోవడంతో మల్లారెడ్డికి కష్టాలు ఎక్కువయ్యాయి. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన మల్లారెడ్డి అప్పట్లో విసిరిన చాలెంజ్ లతో ప్రత్యర్థుల సంఖ్యను పెంచుకున్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో వ్యక్తిగతంగా కూడా మల్లారెడ్డికి పొసగకపోవడంతో ఇప్పుడు రాజకీయంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాల్సిన పరిస్థితి ఏర్పడింది. బీఆర్ఎస్ ఓడిపోవడం, కాంగ్రెస్ ప్రభుత్వానికి టార్గెట్‌గా మారడంతో అండ కోసం ఎదురుచూసిన మల్లారెడ్డి బీజేపీలో చేరాలని? ఆ పార్టీతో టచ్ లోకి వెళ్లారని ప్రచారం జరిగింది. కానీ, మల్లారెడ్డికి బీజేపీలో చేర్చుకునే విషయంలో సానుకూల స్పందన లేకపోవడంతో మరింత ఇబ్బందులు పెరిగిపోయాయట. ఐతే ఈసారి మల్లారెడ్డి వేసిన ప్లాన్‌తో మొత్తం తెలంగాణ రాజకీయం రక్తి కట్టేలా కన్పిస్తోంద ప్రస్తుతం మల్లారెడ్డితోపాటు ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి కూడా ఎమ్మెల్యేలుగా ఉన్నారు. బీఆర్ఎస్ ఓటమి తర్వాత ఈ ఇద్దరూ తొలుత కాంగ్రెస్‌లోకి వెళ్లాలని భావించారు. కానీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోనే విభేదాలు ఉండటంతో ఆ పార్టీ నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదని ప్రచారం జరుగుతోంది. ఇదే సమయంలో మల్లారెడ్డి విద్యాసంస్థల్లో ఆక్రమణల తొలగింపునకు ప్రభుత్వం పూనుకోవడం, వరుసగా కేసులు నమోదు చేయిస్తుండటం, తన నియోజకవర్గంలో కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో కౌన్సిలర్లు, కార్పొరేటర్లను కాంగ్రెస్ లో చేర్చుకుంటూ తనను ఒంటరిని చేయాలని కాంగ్రెస్ ప్లాన్ చేస్తుండటం వల్ల? హస్తం పార్టీతో చేతులు కలపాలనే ఆలోచనను విరమించుకున్నారు మల్లారెడ్డి.ఆ తర్వాత కమలం గూటికి చేరేందుకు ప్రయత్నించారు. కావాలంటే రాజీనామా చేసైనా బీజేపీ తరఫున పోటీ చేసి గెలుస్తానంటూ ఆఫర్ కూడా ఇచ్చారట. అయితే కారణమేదైనా బీజేపీ నుంచి కూడా రెడ్ సిగ్నలే పడింది. ప్లాన్ ం కింద కాంగ్రెస్, ప్లాన్ ఃగా బీజేపీని ఎంచుకున్న మల్లారెడ్డి.. ఆ రెండు పార్టీల నుంచి ప్రతికూల స్పందనే ఎదురవడంతో ఈ సారి గమ్మత్తైన ప్లాన్ వేశారు. అదే తన పొలిటికల్ కెరీర్‌ను ప్రారంభించిన టీడీపీలో చేరడం ద్వారా తన రాకను అడ్డుకున్న కాంగ్రెస్, బీజేపీ నేతలకు ఒకేసారి చెక్ చెప్పాలని భావిస్తున్నారు మల్లారెడ్డి.తెలంగాణలో టీడీపీకి పెద్దగా బలం లేకపోయినా, తనకు ప్రభుత్వం నుంచి ఇబ్బందులు లేకుండా ఉండాలంటే టీడీపీలో చేరడం కూడా మంచిదే అన్న ఆలోచనలో పడ్డారు మల్లారెడ్డి. ప్రస్తుతం తెలంగాణ టీడీపీకి పెద్ద దిక్కు లేకపోవడం కూడా తనకు కలిసివస్తుందని భావిస్తున్నారు. తనతోపాటు ఒకరిద్దరు ఎమ్మెల్యేలను టీడీపీలోకి తీసుకువెళ్లి.. ఆ పార్టీ తెలంగాణ రాష్ట్రశాఖ అధ్యక్షుడిగా చక్రం తిప్పాలని భావిస్తున్నారట మల్లన్న. ప్రస్తుతం బీజేపీ–టీడీపీ మధ్య పొత్తు ఉండటం, కేంద్రంలో టీడీపీ కీలకంగా మారడంతో తాను టీడీపీలో ఉంటే తనకు ఇండైరెక్ట్‌గా బీజేపీ మద్దతు ఉంటుందని భావిస్తున్నారు మల్లన్న. అదే సమయంలో సీఎం రేవంత్‌రెడ్డికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు మధ్య సత్సంబంధాలు ఉండటంతో? తెలంగాణ ప్రభుత్వం తన వైపు చూసే అవకాశమే ఉండదని ప్లాన్ చేస్తున్నారట మల్లన్న?తెలంగాణలోనూ తన అస్థిత్వాన్ని కాపాడుకోవాలని చూస్తున్న టీడీపీ? మల్లారెడ్డి వంటివారు చేరతామంటే కాదనడనే ధీమాలో మల్లన ఉన్నారని తెలుస్తోంది. దీంతో తన మదిలోని ఆలోచనను సన్నిహితులతో పంచుకున్నారట.. ఇక టీడీపీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తన ప్రతిపాదనను తీసుకెళ్లేందుకు అడుగులు వేస్తున్నారని సమాచారం. టీడీపీలో చేరితే ప్రస్తుతానికి తనకు ఉన్న ముప్పు నుంచి తప్పించుకోవచ్చని.. నాలుగున్నరేళ్ల తర్వాత జరిగే ఎన్నికల్లోనూ బీజేపీతో అలయెన్స్‌తో రాజకీయంగా చక్రం తిప్పవచ్చనే అంచనాలో ఉన్నారట మల్లన్న.టీడీపీ నుంచి తన ప్రస్థానాన్ని ప్రారంభించిన మల్లారెడ్డి.. మళ్లీ టీడీపీ గూటికే వెళతారనే ప్రచారం తెలంగాణలో హాట్‌టాపిక్‌గా మారింది. వాస్తవానికి సీఎం రేవంత్‌రెడ్డికి, మల్లారెడ్డికి టీడీపీలో ఉన్నప్పుడే విభేదాలు మొదలయ్యాయి. అప్పటి విబేధాలను ఇప్పుడు పరిష్కరించుకునేందుకు అదే టీడీపీని వాడుకోవాలని మల్లారెడ్డి చూడటం ఆసక్తికరంగా మారింది. ఇక బీజేపీ కూడా టీడీపీ మిత్రపక్షం కావడం వల్ల భవిష్యత్‌లో ఎలాంటి రాజకీయ మార్పులు జరిగినా తాను సేఫ్ జోన్‌లో ఉంటారనే ఆలోచనతోనే టీడీపీయే బెస్ట్ చాయిస్‌గా ఎంచుకోవాలని మల్లారెడ్డి ఆలోచిస్తున్నారని అంటున్నారు. మొత్తానికి మాస్ మల్లన్న పొలిటికల్ యాక్షన్‌పై తెలంగాణలో హాట్ డిబేట్ జరుగుతోంది.

## బడ్జెట్ పై సలహాలు ఇస్తారా..

న్యూఢిల్లీ,జూలై 12, (న్యూస్ పల్స్) కేంద్ర బడ్జెట్‌పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. దేశంలోని ప్రముఖ ఆర్థికవేత్తలు, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో మోదీ భేటీ అయ్యారు. సమావేశానికి ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సైతం హాజరయ్యారు. ఈ నెల 23న కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. ఈ సాధారణ బడ్జెట్‌లో పరిశ్రమలతో పాటు మధ్య తరగతి, దిగువ తరగతి ప్రజలపై భారీ ఆశలు పెట్టుకున్నారు. పెట్టుబడులను రాబట్టేందుకు కేంద్రం ఆర్థిక సంస్కరణలను వేగవంతం చేయాలని భావిస్తోంది. గత పార్లమెంట్ సమావేశాల సమయంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయ సభలను ఉద్దేశించి మాట్లాడుతూ.. మోదీ 3.ూ ప్రభుత్వం సంస్కరణలను వేగవంతం చేయనుందని చెప్పారు. పెట్టుబడులు రాబట్టడం ద్వారా వృద్ధిరేటు, అయితే, ఏ రంగంలో ఏ స్థాయిలో సంస్కరణలు అవసరమో ఆయా రంగాల నిపుణుల నుంచి అభిప్రాయాలను సేకరించాలని ప్రధాని మోదీ నిర్ణయించారు. 2047 నాటికి మోదీ సర్కార్ భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకుంది. సాధారణ బడ్జెట్ ద్వారా అభివృద్ధి చెందిన భారతదేశానికి ప్రభుత్వం రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేయాలని, ఇందుకోసం ప్రత్యేకంగా మౌలిక సదుపాయాల రంగంలో ప్రత్యేక కృషి అవసరమని భావించారు. ఆర్థికవేత్తలతో పాటు వివిధ రంగాలకు చెందిన నిపుణులు సైతం పేద, మధ్య దిగువ మధ్యతరగతి ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఆదాయపు పన్ను, గృహ రుణాల విషయంలో మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వర్గాలకు ఊరట కల్పించాలని ప్రభుత్వం యోచిస్తోంది.

## రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు

### ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేధింపులు

### మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

వరంగల్,జూలై12(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పాలనలో హత్యలు, నేరాలు పెరిగిపోయాయని విమర్శించారు. హామీలపై నిలదీస్తే అధికార పార్టీ నేతలు పోలీసులతో వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన నర్సంపేటలో మీడియాతో మాట్లాడారు. గిరిజన కుటుంబంపై దాడి ఘటనతో పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతున్నదని చెప్పారు. ప్రశ్నిస్తే థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలైనా ఆ పార్టీ స్థానిక ఎమ్మెల్యేలు ఉమ్మడి వరంగల్ జిల్లాకు పైసా నిధులు తేలేదని విమర్శించారు. కాంగ్రెస్ నేతల అడుగులకు మడుగులొత్తే అధికారులకు పోస్టింగులు ఇస్తున్నారని ఆరోపించారు. విచ్చలవిడిగా పోలీస్ అధికారుల బదిలీలు జరుగుతున్నాయని చెప్పారు. కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉందని తెలిపారు. కాంగ్రెస్ నేతలకు కమిషన్లు, పంపకాల మీద ఉన్న దృష్టి పాలనపై లేదని విమర్శించారు. గ్రామాల్లో ఆ పార్టీ నేతల వేధింపులు పెరిగాయన్నారు. ఏ పోలీస్ స్టేషన్ చూసినా రోజూ వందలమంది కనిపిస్తున్నారని చెప్పారు. పోలీసు పోస్టులను కాంగ్రెస్ నేతలు బేరాలకు పెట్టారని ఆరోపించారు. ఏ కార్యకర్తకు కష్టమొచ్చినా ఉమ్మడి జిల్లా నేతలంతా వస్తారని చెప్పారు. ఎక్కడ అన్యాయం జరిగినా నిలదీస్తామన్నారు.

## నేపాల్‌లో ఘోర ప్రమాదం

### రెండు బసులపై విరిగిపడ్డ కొండచరియలు

### 65 మంది నదిలో పడి కొట్టుకు పోయినట్లు సమాచారం

ఖాట్మండ్,జూలై12(ఆర్ఎన్ఎ): నేపాల్‌లో శుక్రవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం చోటుచేసుకొంది. నారాయణఘాట్–ముగ్లింగ్ జాతీయ రహదారిపై తెల్లవారుజామున 3.30 సమయంలో కొండ చరియలు విరిగి పడ్డాయి. ఆ సమయంలో భారీగా వర్షం కూడా కురుస్తోంది. దీంతో అదే మార్గంలో దాదాపు 65 మందికి పైగా ప్రయాణికులతో వెళ్తున్న రెండు బస్సులపై కొండచరియలు పడడంతో ఆ రెండు బస్సులు పక్కనే ఉన్న త్రిశూన్ నదిలో పడ్డాయి. గల్లంతైన వారిలో ఏడుగురు భారతీయులు కూడా ఉన్నట్లు సమాచారం. వీరు ప్రాణాలు కోల్పోయినట్లు వార్తలొస్తున్నాయి. కానీ,ఎటువంటి అధికారిక ధ్రువీకరణ రాలేదు. మరో బస్సుపై కొండచరియలు విరిగిపడటంతో డ్రైవర్ మృతి చెందాడు. 24 మంది ప్రయాణికుల తో ఓ బస్సు కాఠ్‌మాండూ వెళుతోంది. మరో బస్సులో 41 మంది ఉన్నట్లు గుర్తించారు. వీటిని గణపతి డీలక్స్, ఏంజెల్ బస్సులుగా గుర్తించారు. వీటిల్లో గణపతి డీలక్స్‌కు చెందినదిగా భావిస్తున్న బస్సు నుంచి ముగ్గురు ప్రయాణికులు తప్పించుకొన్నారు. బస్సు ప్రమాదానికి గురికాగానే వారు దానిలోనుంచి బయటకు దూకేసినట్లు కాఠ్‌మాండూ పోస్టు పేర్కొంది. అదే మార్గంలో మరోచోట కూడా బస్సుపై కొండచరియ విరిగిపడటంతో దాని డ్రైవర్ తీవ్రంగా గాయపడి మృతి చెందారు. ఈ బస్సు బుట్వాల్ నుంచి కాఠ్మాండూకు వెళుతోంది. మృతుడిని మేఘనాథ్‌గా గుర్తించారు. ఈ ఘటనపై నేపాల్ ప్రధాని పుష్పకమల్ దహల్ విచారం వ్యక్తంచేశారు. ప్రభుత్వ ఏజెన్సీలు అక్కడ బాధితుల గాలింపునకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ దేశ సాయుధ దళాలు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి.

## జపాన్ లో లాఫ్ రూల్...


టోక్యో, జూలై 12, (న్యూస్ పల్స్) రోజులో మీరు ఎంత సేపు నవ్వుతారు..? అసలు నవ్వుతారా..? ఈ ప్రశ్నలు చాలా సిల్లీగా అనిపిస్తుండొచ్చు. కానీ మనకున్న రకరకాల ఒత్తిళ్ల నుంచి పైసా ఖర్చు లేకుండా బయటపడే మార్గం నవ్వడం మాత్రమే. అందుకే లాఫింగ్ ఎక్సర్‌సైజ్‌లు చేయండి అంటూ చాలా మంది ఎక్స్‌పర్ట్స్ సలహాలు ఇస్తున్నారు. బలవంతంగా అయినా కాసేపు నవ్వుకోండి అని చెబుతున్నారు. జపాన్ ఈ విషయంలో ఓ అడుగు ముందుకు వేసింది. "చచ్చినట్టు నవ్వాల్సిందే" అని కొత్త రూల్ తీసుకొచ్చింది. ఆ దేశంలో ఇప్పుడదో చట్టం కూడా అయిపోయింది. పౌరులంతా రోజుకి కనీసం ఒక్కసారైనా కచ్చితంగా నవ్వి తీరాల్సిందే. అలా చేస్తే గుండెపోటు ముప్పు తగ్గిపోతుందట. అందుకే ఇలా కండీషన్ పెట్టింది.నార్త్ జపాన్‌లో యమగర్తలో ఆర్డినెన్స్ కూడా పాస్ చేసింది ప్రభుత్వం. స్థానిక యూనివర్సిటీలో నవ్వుపై పరిశోధనలు చేసి, గుండెపోటు తగ్గిస్తుందని కన్‌ఫమ్ చేసుకున్నాకే ఈ ఆర్డినెన్స్ ఇచ్చారు అధికారులు. గత వారమే ఈ నిబంధన తీసుకొచ్చారు. నిజానికి ఐదేళ్ల క్రితమే ఓ హెల్త్ జర్నల్‌లో ఇందుకు సంబంధించిన ఓ ఆర్టికల్ పబ్లిష్ అయింది. "నవ్వుతో కలిగే ప్రయోజనాలు" అనే టాపిక్‌పై లోకల్‌గా యమగట యూనివర్సిటీలో రీసెర్చ్ జరిగింది. ఇంత రీసెర్చ్ జరిగిన తరవాతే రూల్ తీసుకొచ్చారు. రోజుకోసారి నవ్వడం ద్వారా మానసికంగా, శారీరకంగా కలిగే ప్రయోజనాలేంటో ప్రజలకు అర్థం అవుతుందనే ఉద్దేశంతోనే ఈ నిబంధన తీసుకొచ్చినట్టు ప్రభుత్వం వివరణ ఇస్తోంది. అటు వర్క్ ప్లేసెస్‌లోనూ ఈ రూల్‌ని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశాలు అందాయి. పని వాతావరణం ఎప్పుడూ సంతోషంగా ఉండాలని తేల్చిచెప్పారు. అంతే కాదు. ప్రతి నెల 8వ రోజుని "డే ఆఫ్ లాఫ్టర్"గా జరుపుకోనున్నారు. అయితే..ఈ రూల్‌పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు మంచిదే అంటుంటే మరి కొందరు ఇదేం రూల్ అని మండి పడుతున్నారు. నవ్వాలా వద్దా అన్నది వ్యక్తిగత ఇష్టమని, రాజ్యాంగం కల్పించే హక్కుని కాదని బలవంతంగా నవ్వమంటారా అని ప్రశ్నిస్తున్నారు. నవ్వడం ఎంత ముఖ్యమైనప్పటికీ కొంత మంది లోలోపలే హ్యాపీగా ఫీల్ అవుతారని, అలాంటి వాళ్లూ నవ్వాలని ఒత్తిడి తీసుకురావడం సరికాదని వాదిస్తున్నారు. అంతే కాదు. ఆరోగ్య కారణాల వల్ల నవ్వలేని వాళ్లకి ఈ రూల్ నుంచి మినహాయింపు ఇవ్వాలనీ అంటున్నారు.నవ్వడం ఎంత మంచిదే అయినా ఇలా బలవంతం చేసి నవ్వించడం వల్ల ఎలాంటి ఉపయోగముండదని తేల్చి చెబుతున్నారు. అంతకు ముందు రీసెర్చ్ కోసం 17 వేల మందిపై స్టడీ చేశారు. వాళ్లందరూ ఎప్పుడెప్పుడు ఎంత సేపు నవ్వుతారో అని అడిగి తెలుసుకున్నారు. కొన్నేళ్ల పాటు వాళ్ల హెల్త్ రికార్డ్‌ని ట్రాక్ చేశారు. వారంలో కనీసం ఓసారైనా నవ్విన వాళ్లలో గుండె సంబంధిత సమస్యలు చాలా అరుదుగా కనిపించాయి.

## ఎస్సై శ్రీనివాస్ మృతికి కారణమైన పోలీస్ అధికారులను కఠినంగా శిక్షించాలి




బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 12 (లోకం తీరు ) భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ మృతికి కారణమైన, సీ.ఐ. జితేందర్ రెడ్డి, కానిస్టేబుళ్లు సన్యాసినాయుడు, సుభాని శేఖర్లపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు చేపట్టి విధుల నుండి శాశ్వతంగా తొలగించాలని నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల దళిత సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఎస్సై శ్రీనివాస్ మృతికి కారణమైన పోలీసు అధికారులను తొలగించాలంటూ మోర్తాడ్ మండల తహసిల్దార్ జి. సత్యనారాయణకు దళిత సంఘ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఎస్సై,శ్రీనివాస్ మృతికి కారణమైన సీ.ఐ.తో పాటు, కానిస్టేబుల్ లను విధుల నుండి తొలగించడమే కాకుండా, మృతి చెందిన ఎస్సై భార్యకు ఉద్యోగం కల్పించాలని, ఎక్స్రేషియా అందించాలని, సాగు భూమి ఇవ్వాలని ముహుర్తాలు మండల దళిత సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లూరి రాజారాం, జాంబవచామర్, మామిడి గంగాధర్, బాబురావు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధ గాయాలో బౌద్ధ బిక్షులకు వర్ష వాసం, అన్నదానం చేసిన పాలెం గ్రామ వాస్తవ్యులు






బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 12 ( లోకం తీరు )బీహార్ లోని బుద్ధ గాయలో బుద్ధ భగవాన్ నియమించిన నియమాల్లో ఒకటైన వర్షవాసం ప్రధానమైనది బౌద్ధ బిక్షవులు పాటిస్తునీటారు అని నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలం లోనిపాలెం గ్రామానికి చెందిన, వర్షవాసనీలోబౌద్ధ బిక్షవులు ఉన్న చోటనే 3,నెలల వరకు, వేరే ప్రాంతాలకు ప్రయాణిచకుండా, ఒకే చోట స్థిరంగ ఉంటు ధ్యానలో నిమగ్నమై ఉంటారు గనుక నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం పాలెం గ్రామానికి చెందిన అరె, గంగాధర్ దంపతులు, బౌద్ధ బిక్షవులకు ప్రారంభ వర్ష వాసం లో భాగంగా అన్నదనాన్ని, బుద్ధ గాయలోని బుద్ధ భగవాన్ సంపూర్ణ జ్ఞానోదయం పొందిన చోట 50 మంది బౌద్ధ బిక్షవులకు అన్నదానం గావించారు. ఈఅన్నదనాన్ని మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామానికి చెందిన బంతే సత్య బోధి దంపతులు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా బంతే సత్య బోధి మాట్లాడుతూ అరె, గంగాధర్, దంపతులు చేసిన అన్నదానం బౌద్ధ బిక్షవులు స్వీకరించి అరె, గంగాధర్ దంపతులకు బౌద్ధ సంప్రదాయ పద్ధతిలో వారిని ఆశీర్వాదం ఇవ్వడం జరిగింద అన్నారు, ఆరే గంగాధర్ దంపతులు బంతే సత్య బోధి బీహార్ లోని బుద్ధగయాలో బుద్ధ భగవాన్ వద్ద గత కొంత కాలంగా అక్కడే నివాసం ఉంటూ సంపూర్ణ జ్ఞానోదయం పొందారు


## బాల్కొండ లో వన మహోత్సవం

బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 12 ( లోకం తీరు )బాల్కొండ మండలకేంద్రంలో మల్లన్న గుట్ట వద్ద వన మహోత్సవం లో భాగంగా చెట్లు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రసూల్ బి ,ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి,ఏ పి ఓ ఇందిరా, ఈవో రజనీకాంత్ రెడ్డి,టీ ఏ, ఎఫ్ ఏ,బాల్కొండ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, మల్లన్న గుట్ట కమిటీ సభ్యులు ,వీడీసీ సభ్యులు పాల్గొన్నారు




## కోడిగుడ్లు , నిత్యవసర వస్తువులన్నీ ప్రభుత్వమే సప్లై చేయాలి

### వేల్పూర్ మండల విద్యాశాఖ అధికారి కి వినతిపత్రం ఇచ్చిన ఎండీఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోపునూరు చక్రపాణి




బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 12 ( లోకం తీరు )బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలకేంద్రంలో మండల విద్యశాఖ అధికారికి వినతి పత్రం ఇచ్చి ఎండి ఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చక్రపాణి మాట్లాడుతూ గత ఐదు నెలల నుండి బిల్లులు రాక మధ్యాహ్న భోజన కార్మికులు చాలా ఇబ్బంది ఎదురుకుంటున్నారు.గత ఐదు నెలల నుంచి తెచ్చి పెట్టిన డబ్బులకి దుకాణం దారులు అప్పిచ్చి ఉన్నారు .మా దగ్గర ఉన్న వస్తువుల్ని తాకట్టు పెట్టి ఇవ్వడం జరిగింది. మళ్లీ వంట చేసేముందు కచ్చితంగా కోడిగుడ్లు పెట్టాలి రాగి జావ పెట్టాలి అని చెప్పి చెప్పడం సరి అని కాదు ప్రభుత్వం తీరు మార్చు కొనాలి రాగి జావా కోడిగుడ్లు పెట్టక పోవడానికి కారణము కార్మికులే అని చెపుతుంది. ఇది సరి అయింది కాదు ? ప్రభుత్వం నకు ఒకటే విన్నవించు కుంటున్నాము .మాకు కోడిగుడ్లు పూర్తిస్థాయిలో సప్లై చేయండి అదేవిధంగా నిత్యావసర వస్తువు లన్ని సప్లై చేసి గ్యాస్ తో సహా ఇస్తే మేము దేనికైనా సిద్ధంగా ఉంటాము. అదేవిధంగా ప్రభుత్వము గత సంవత్సరం ఇచ్చిన మాట ప్రకారం గా 10000 రూ లు వేతనం ఇవ్వాలని అదేవిధంగా ఈ ఎస్ ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని కార్మికులు గా గుర్తించాలని ఈ సందర్భంగా తెలియజేస్తూన్నం . కోడిగుడ్డు కు ప్రభుత్వం నుంచి మాకు ఐదు రూపాయలే వస్తున్నాయి. రాగి జావా కు సత్యసాయి సమితి కి 1:25 పై ప్రభుత్వము ప్రతినెల ఇస్తున్నది .మాకు రాగి జావా చేసినందుకు ఏమి కూడా ఇవ్వడం లేదు రాగిజావ కు రెండు రూపాయల 2/-స్లాబ్ రేటు గాని లేదా కోడిగుడ్లు ప్రభుత్వంగానే సప్లై చేయాలని కోరుతున్నాము .లేని పక్షములు రాబోయే కాలంలో ఆందోళన ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వానికి మీ ద్వారా హెచ్చరిస్తా ఉన్నాము అని తెలిపారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షురాలు లలిత, లక్ష్మి, కృష్ణబాయి, అర్చన ,రమ్య, కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కమ్యూనిటీ హెల్త్ సెంటర్, పాఠశాలలు తనిఖీ




నిజామాబాద్, జూలై 12 : ప్రభుత్వ ఆసుపత్రులకు ఎంతో నమ్మకంతో వచ్చే నిరుపేదలు, సామాన్య ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించి, సర్కారు దవాఖానాల పనితీరుపై మరింత నమ్మకాన్ని పెంపొందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వైద్యాధికారులు, సిబ్బందికి హితవు పలికారు. శుక్రవారం ఆయన వర్ని మండల కేంద్రంలోని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేశారు. 30 పడకల సామర్థ్యం కలిగిన ఈ ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరును కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలోని రిజిస్ట్రేషన్ కౌంటర్, అవుట్ పేషంట్, ఇన్-పేషంట్ విభాగాలు, వివిధ వార్డులను సందర్శించారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఆరోగ్య మేళా సందర్భంగా అందిస్తున్న ప్రత్యేక వైద్య చికిత్సలు, మధుమేహం, రక్తపరీక్షలు చేస్తున్న తీరును పరిశీలించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు సగటున ఎంతమంది రోగులు వస్తారు, ఎంతమంది ఇన్ పేషంట్లుగా చేరుతున్నారు, స్థానికంగానే కాన్పులు చేస్తున్నారా అని వైద్యులను ఆరా తీశారు. సాధారణ ప్రసవాలను స్థానికంగానే చేస్తున్నామని, హైరిస్క్ కేసులను బోధన్ లోని జిల్లా ఆసుపత్రికి, నిజామాబాద్ లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నామని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్యులు, సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేశారు. రోగులను పలుకరించి వారికి అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. వైద్యులు అందుబాటులో ఉండడం లేదని పలువురు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్, విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తన వెంట ఉన్న జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా గల అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేయాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది అందరూ తప్పనిసరిగా సమయపాలన పాటించేలా పర్యవేక్షణ చేయాలని, ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలందేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి పాఠశాలల్లో మౌలిక వసతులను పెంపొందించేందుకు చేపడుతున్న పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చూడాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన వర్ని మండలం లోని శ్రీనగర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ఉన్నత పాఠశాలను, సత్యనారాయణపురంలోని ప్రభుత్వ బాలికల జెడ్పి హైస్కూల్ ను సందర్శించారు. నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులతో పాటు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను పరిశీలించారు. తుది దశలో మిగిలి ఉన్న పనులను సైతం నాణ్యతతో చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ జరిగిందా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, పాఠశాల ఆవరణను చదును చేయించి మొరం వేయించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, డీఈఓ ఎన్.వీ.దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

## పారదర్శకంగా 'మహిళా శక్తి' లబ్ధిదారుల ఎంపిక వివక్షకు తావిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పష్టీకరణ








నిజామాబాద్, జూలై 12 : మహిళా సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమం ద్వారా వివిధ యూనిట్ల స్థాపన కోసం పూర్తి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పష్టం చేశారు. లబ్ధిదారుల ఎంపికలో వివక్షను ప్రదర్శిస్తూ పొరపాట్లకు ఆస్కారం కల్పిస్తే, సంబంధిత ఏపీఎంలను బాధ్యులుగా పరిగణిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో శుక్రవారం మహిళా శక్తి కార్యక్రమంపై జిల్లా, మండల మహిళా సమాఖ్య ప్రతినిధులకు, డీపీఎంలు, ఏపీఎంలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా శక్తి కార్యక్రమం ఉద్దేశ్యాన్ని కలెక్టర్ వివరిస్తూ, మహిళలను ఆర్థికంగా మరింత ప్రగతిబాటలో పయనింపజేయాలనే సంకల్పంతో ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఇప్పటికే పాఠశాల విద్యార్థులు ఏకరూప దుస్తులను కుట్టి ఇచ్చే బాధ్యతలతో పాటు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ బడులలో పనులను సైతం స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారానే కొనసాగిస్తోందని గుర్తు చేశారు. జిల్లాలో సుమారు లక్షా 80 వేల యూనిఫామ్స్ కుట్టే బాధ్యతలను మహిళా సంఘాలకు అందిస్తున్నామని, తద్వారా ఒక్కో జత కుట్టుకూలీ 75 రూపాయలు చొప్పున మహిళా సంఘాలకు సుమారు కోటిన్నర రూపాయల వరకు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. భవిష్యత్తులోనూ వీరికి అంగన్వాడీ సెంటర్లు, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ లు కుట్టించే ఆర్డర్లు కూడా అందిస్తామని అన్నారు. రెండవ జత ఏకరూప దుస్తులను త్వరితగతిన అందించేలా చూడాలని మహిళా సమాఖ్య ప్రతినిధులకు సూచించారు. కాగా, మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళా సంఘాలలో ఔత్సాహిక సభ్యులకు వారి అభిరుచికి అనుగుణంగా వివిధ యూనిట్ల స్థాపన కోసం ఎంపిక చేసే ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరగాలని కలెక్టర్ ఏపీఎంలను ఆదేశించారు. ఆసక్తి, అభిరుచి, నైపుణ్యత, స్థానిక మార్కెట్ పరిస్థితులు వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని సభ్యులను ఎంపిక చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని మహిళా స్వయం సహాయక సంఘాలు, వాటిలో కొనసాగే ఔత్సాహిక సభ్యులకు ప్రయోజనం చేకూరేలా చూడాలని హితవు పలికారు. త్వరితగతిన యూనిట్ల గ్రౌండింగ్ కోసం చొరవ చూపాలని, ప్రతి యూనిట్ విజ [redacted] లనే ప్రభ [redacted] రు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి విమర్శలు, ఫిర్యాదులకు తావులేకుండా మహిళా శక్తి కార్యక్రమం జిల్లాలో విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో మహిళా సంఘాల సభ్యులను కలిసి, వారికి ఏ రంగంలో ఆసక్తి ఉంది, స్థానికంగా మార్కెట్ స్థితిగతులను అధ్యయనం చేసి వివిధ యూనిట్ల స్థాపన కోసం బ్యాంకు రుణాలు ఇప్పించడం, నాణ్యమైన ఉత్పాదకత, మార్కెటింగ్ వంటి వాటికి తోడ్పాటును అందించాలని అన్నారు. యూనిట్లు నెలకొల్పిన తరువాత కూడా క్రమం తప్పకుండా వాటి పనితీరును పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం తొలివిడతగా మంజూరు చేసిన యూనిట్లను లక్ష్యానికి అనుగుణంగా పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయించి, విజయవంతంగా నిర్వహిస్తే, వచ్చే ఏడాది మరింత పెద్ద ఎత్తున జిల్లాకు యూనిట్లు మంజూరయ్యేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మహిళా శక్తి కార్యక్రమాన్ని ఆషామాషీగా భావించకుండా, లబ్ధిదారుల ఎంపిక, యూనిట్ల స్థాపన, ఉత్పత్తుల మార్కెటింగ్ తదితర అన్ని అంశాలపై పూర్తిస్థాయిలో దృష్టిసారించి, మహిళలు ఆర్థికాభివృద్ధి దిశగా ముందడుగు వేసేలా ఏపీఎంలు చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. వచ్చే వారం మలివిడత సమావేశం నిర్వహిస్తామని, సమగ్ర వివరాలతో రావాలని సూచించారు. క్షేత్రస్థాయిలో తాను కూడా యూనిట్లను పరిశీలిస్తానని, ఎక్కడైనా లోపాలుంటే ఏపీఎంలపై చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. కాగా, మహిళా సంఘాల సభ్యులు సైతం మహిళా శక్తి కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, తమ అభిరుచికి తగిన యూనిట్లను ఎంచుకుని వ్యాపార దక్షత, వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుని లాభాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని మిగతా మహిళా సభ్యులు కూడా ఉత్సాహంగా ముందుకు వస్తారని అన్నారు. అందరూ మూస ధోరణిలో ఒకే రకమైన యూనిట్లను కాకుండా, మార్కెట్ డిమాండ్, తమతమ నైపుణ్య అభిరుచికి అనుగుణంగా యూనిట్లను ఎంచుకుని పూర్తి శక్తిసామర్థ్యాలతో నిర్వహించి ఆర్థిక పురోగతి సాధించాలని సూచించారు. అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ అంకిత్, డీఆర్డీఓ సాయాగౌడ్, లీడ్ బ్యాంకు మేనేజర్ సి.అశోక్ చౌహన్, పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి జగన్నాథ చారి, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ సురేష్ కుమార్, ఫిషరీస్ ఏ.డీ రాజనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.


## దేవాంగ సంఘం కమ్యూనిటీ భవనానికి ఐదు లక్షలనిధుల ప్రొసీడింగ్ మంజూరు



బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 12 ( లోకం తీరు )బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలం పచ్చల నడుకూడ గ్రామంలో శుక్రవారం ఎస్డిఎఫ్ నిధులు నుండి దేవాంగ సంఘం కమ్యూనిటీ భవనానికి బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి సునీల్ కుమార్, సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి సహకారంతో మంజూరు చేయించినారని గ్రామ శాఖ అధ్యక్షుడు తెలిపారు.ఈ ప్రొసిడింగ్ కాపీని స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు గుడాల మోహన్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు టక్కురి గంగాధర్ అందచేశారు.ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు మాట్లాడుతూ దేవాంగ సంఘం కమ్యూనిటీ భవనానికి ఐదు చేసినందుకు దేవాంగ సంఘంసభ్యులపచ్చల నడుకుడా కాంగ్రెస్ పార్టీ నాయకుల తరఫున ముఖ్యమంత్రికి ముత్యాల సునీల్ కుమార్ కు అన్వేష్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గట్టవతల నర్సయ్య, నచ్చన్న గారి గంగారెడ్డి, చేపూర్ మోహన్, నెహ్రూ, హాలీం, జెల్ల భూమన్న, స్టూడియో బాబు, స్థానిక కాంగ్రెస్ నాయకులు సంఘ సభ్యులు పాల్గొన్నారు

## కళాశాలల ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఇంటర్ విద్యా అధికారి





నిజామాబాద్ ,జులై 12(లోకంతీరు):నిజామాబాద్ జిల్లా మాక్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల అలాగే ఐలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలను నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ రవి కుమార్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ కళాశాలలలో 2023-24 విద్య సంవత్సరం పరీక్షల ఫలితాలపై సమీక్షించారు. అలాగే 2024-25 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ల ప్రక్రియ పై సమీక్ష నిర్వహించారు. మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల సంఖ్య ఆశించిన మేరకు లేనందున విద్యార్థుల చేరిక కోసం ఇంకా అధ్యాపకులు, సిబ్బంది ప్రతి గ్రామంలో పదవ తరగతి పాసైన విద్యార్థులను చేర్పించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. అలాగే అధ్యాపకుల పనితీరు, గత విద్యా సంవత్సరంలో విద్యార్థులకు వచ్చిన మార్కులు, పాస్ పర్సెంటేజీలపై ప్రతి అధ్యాపకుని అడిగి తెలుసుకున్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో మరిన్ని మంచి ఫలితాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వ కళాశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, లైబ్రరీలు, ప్రయోగశాలల నిర్వహణ, మూత్రశాలలు, మరుగుదొడ్లు, మంచినీటి వసతి పై ప్రజలకు అవగాహన కలిగించి ఇంటర్ ఉచిత విద్యను పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అందించేందుకు కృషి చేయాలని అన్నారు. అలాగే కళాశాల కార్యాలయ సిబ్బంది పని తీరు పై సమీక్షించారు.ఈ సమావేశాలలో ఐలపూర్ ప్రిన్సిపాల్ లు శ్రీ పెద్ది నారాయణ, మక్లూరు ప్రిన్సిపాల్ శ్రీ గంగారాం, కళాశాలల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికుల సొమ్ము దర్జాగా దోపిడీ!

హైదరాబాద్, జూలై 12, (న్యూస్ పల్స్)బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫర్ బోర్డు(బీఓసీడబ్ల్యూడబ్ల్యూ) యాక్ట్ 1996 ప్రకారం, ఏదైనా భవనం నిర్మాణంలో ఉంటే, ఒక శాతం సెస్‌ను వెల్ఫేర్ బోర్డుకు బదులాయించాలి. తెలంగాణలో ఏటా రూ.500 కోట్ల వరకు కార్మికుల కటుంబాలకు ఖర్చు పెట్టేందుకు ఆ ఆదాయం సమకూరుతుంటుంది. అయితే, ఇదే అదునుగా కార్మికుల సొమ్మని దర్జాగా దోచేశారు. అందుకు రక్త పరీక్షల స్కీమ్ వెనుక జరిగిన స్కామ్ ఉదాహరణ. బయటకు అన్నీ పక్కాగా కనిపించినా, అనేక లొసుగులతో కొట్లాది రూపాయలు కొల్లగొట్టారు. డిజిటల్ ఇండియా స్కీమ్‌ని వాడుకుంటూ కొత్త పంథాలో స్కామ్‌కు తెరతీశారు.నవంబర్ 14, 2022. జీవో 20ని బీఓసీడబ్ల్యూడబ్ల్యూకి హెల్త్ స్క్రీనింగ్ స్కీమ్ అంటూ తీసుకొచ్చారు. పారదర్శకంగా ఉండేందుకు సెంట్రల్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఎస్‌సీ(కామన్ సర్వీస్ సెంటర్) ద్వారా వీపీపీ మోడల్‌లో ఈ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. సీజీహెచ్ఎస్ రేట్ల ప్రకారమే టెస్టులు చేయాలని రికమండేషన్ చేశారు. 22 టెస్టులకు గాను రూ.3,256 ఇవ్వాల్సిందిగా నిర్ణయించారు.


# సినిమా తీరు

# మూవీ రివ్యూ : భారతీయుడు-2




28 ఏళ్ల కిందట ఇండియన్ స్క్రీన్ మీద శంకర్ ఆవిష్కరించిన అద్భుతం.. భారతీయుడు. పేరుకు తమిళ చిత్రమే కానీ.. దేశవ్యాప్తంగా ఆ సినిమా సంచలన విజయం సాధించింది. 'భారతీయుడు-2' మూవీ రివ్యూ కమల్ హాసన్- సిద్దార్థ్- రకుల్ ప్రీత్- ఎస్.జె.సూర్య-బాబీ సింహా-ప్రియ భవానీ శంకర్- సముద్రఖని- కాళిదాస్ జయరాం- వివేక్- నెడుముడి వేణు తదితరులు సంగీతం: అనిరుధ్ రవిచందర్ ఛాయాగ్రహణం: రవివర్మన్ మాటలు: హనుమాన్ చౌదరి నిర్మాత: సుభాస్కరన్ కథ-స్క్రీన్ ప్లే-దర్శకత్వం: శంకర్ 28 ఏళ్ల కిందట ఇండియన్ స్క్రీన్ మీద శంకర్ ఆవిష్కరించిన అద్భుతం.. భారతీయుడు. పేరుకు తమిళ చిత్రమే కానీ.. దేశవ్యాప్తంగా ఆ సినిమా సంచలన విజయం సాధించింది. తెలుగులోనూ బ్లాక్ బస్టర్ అయింది. ఇన్నేళ్ల తర్వాత అందులో కథానాయకుడిగా నటించిన కమల్ హాసన్ తోనే ఆ చిత్ర దర్శకుడు శంకర్ సీక్వెల్ రూపొందించాడు. ఈ రోజే మంచి అంచనాల మధ్య 'భారతీయుడు-2' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి 'భారతీయుడు' లాగే ఈ సినిమా కూడా ప్రేక్షకులను మెప్పించేలా ఉందా? తెలుసుకుందాం పదండి. కథ: అరవింద్ (సిద్దార్థ్) తన మిత్ర బృందంతో కలిసి బార్కింగ్ డాగ్స్ అనే యూట్యూబ్ ఛానెల్ నడుపుతూ.. సమాజంలో జరిగే అన్యాయాలను వెలుగులోకి తెస్తుంటాడు. కానీ అక్రమార్కుల ఆట కట్టించాలని అతను చేసే ప్రయత్నం వల్ల పెద్దగా ఫలితం ఉండదు. ఒకప్పుడు అవినీతి పరుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన సేనాపతి (కమల్ హాసన్) తిరిగొస్తేనే దేశం మళ్లీ గాడిన పడుతుందని అతను భావిస్తాడు. అందుకోసం 'కమ్ బ్యాక్ ఇండియన్' పేరుతో ఒక సోషల్ మీడియా ఉద్యమాన్ని మొదలుపెడతాడు. తన ప్రయత్నం ఫలించి చైనీస్ తైపీలో మార్షల్ ఆర్ట్స్ శిక్షణ కేంద్రంలో ఉన్న సేనాపతి ఇండియాకు తిరిగి రావడానికి నిర్ణయించుకుంటాడు. మరి దేశంలో అడుగుపెట్టిన సేనాపతి.. ఇక్కడ ఎదురైన పరిస్థితులు చూసి ఎలా స్పందించాడు.. ఆయన రాకతో వచ్చిన మార్పులేంటి.. ఆయనకు ఎదురైన సవాళ్లేంటి.. వాటిని సేనాపతి ఎలా ఛేదించాడు.. ఈ ప్రశ్నలకు సమాధానాలు తెర మీదే చూసి తెలుసుకోవాలి. కథనం-విశ్లేషణ: 'భారతీయుడు-2 ప్రి క్లైమాక్సులో ఒక సన్నివేశం.. వందేళ్లు వయసు పైబడ్డ సేనాపతిని వందల మంది పోలీసులు పెద్ద పెద్ద గన్నులు పట్టుకుని చుట్టుముడితే.. ఆయన చాలా సింపుల్ గా తప్పించేసుకుంటారు. ఆ తర్వాత వెనుక పదుల సంఖ్యలో వాహనాల్లో పోలీసులు తనను వెంటాడుతుంటే.. సింపుల్ గా స్కేటింగ్ స్కూటరేసుకుని ఎవ్వరికీ చిక్కకుండా దూసుకెళ్లిపోతాడు. సినిమాలన్నాక లాజిక్కులు ఉండవని ఎంత సర్దిచెప్పుకుందామనుకున్నా.. ఆ సీన్లు మింగుడు పడవు. 'రోబో' లాంటి సినిమాల్లో అద్భుతమైన ఛేజింగ్ సీన్లు తీసిన శంకరేనా ఈ సీన్లు కూడా తీశాడు అని ఆశ్చర్యపోతుండగా.. భారతీయుడిని చుట్టుముట్టిన వందలమంది జనం.. ఆయన మీదికి రాళ్లేస్తారు.. కర్రలు విసురుతారు.. చీపుర్లతో కూడా ఆయన్ని కొట్టే ప్రయత్నం చేస్తారు.. అందుకు దారితీసిన కారణాలేంటన్నది పక్కన పెడితే.. ఈ సీన్ చూశాక సేనాపతి పాత్రను అమితంగా ప్రేమించి గుండెల్లో దానికి గుడి కట్టిన ఏ ప్రేక్షకుడికైనా మనసు చివుక్కుమనక మానదు. ఎలాంటి భారతీయుడికి ఎలాంటి గతి పట్టించావు శంకరా అని దర్శకుడిని తిట్టుకోని ప్రేక్షకుడు ఉండడంటే అతిశయోక్తి కాదు. పాత క్లాసిక్ సినిమాలను రీమేక్ చేయడం.. లేదా వాటికి సీక్వెల్స్ తీయడం ద్వారా ఈ తరం దర్శకులు-నటులు వాటిని నాశనం చూశాం కానీ.. శంకర్ లాంటి మేటి దర్శకుడు-కమల్ లాంటి లెజెండరీ నటుడు కలిసి నిర్మించిన 'భారతీయుడు' అనే సుందర సౌధాన్ని సీక్వెల్ పేరుతో కూల్చేయడానికి చూడడం విచారకరం. 'భారతీయుడు' అంటే ఒక గొప్ప కథను వెండి తెర మీద ఆవిష్కరించిన అద్భుత చిత్రం. చూస్తున్నది కల్పిత పాత్రే అయినా అది మన మధ్య తిరుగుతున్నట్లు ఫీలయ్యి.. నిజంగా ఇలాంటి వ్యక్తి మధ్య ఉంటే ఎంత బాగుంటుందో అని ప్రేక్షకులు ఫీలయ్యేలా చేసిన పాత్ర సేనాపతిది. అందులో సెంటిమెంట్ చూస్తే కళ్లు తడి అవుతాయి. యాక్షన్ సన్నివేశాలకు రోమాలు నిక్కబొడుచుకుంటాయి. ఎమోషన్.. రొమాన్స్.. కామెడీ.. అందులో లేనిది ఏమిటి? ఇక పాటలు-నేపథ్య సంగీతం గురించి చెప్పేదేముంది? నటులు.. టెక్నీషియన్లు.. ప్రతి ఒక్కరూ నూటికి రెండొందల శాతం ప్రతిభను చాటిన సినిమా చిత్రమది. అలాంటి సినిమాకు సీక్వెల్ అంటే ఆ స్థాయిలో కాకపోయినా.. అందులో సగమైనా 'కంటెంట్' ఆశిస్తాం కదా? కానీ పావు వంతు కూడా 'భారతీయుడు' తాలూకు అనుభూతిని ఇవ్వని సినిమా 'భారతీయుడు-2'. సినిమాకు శంకర్ 'జీరో టాలరెన్స్' అని క్యాప్షన్ పెట్టాడు కానీ.. నిజానికి 'జీరో ఎమోషనల్ కనెక్ట్' అని పెట్టాల్సిన స్థాయిలో ప్రేక్షకులకు ఏమాత్రం కనెక్ట్ కాని విధంగా కథాకథనాలను తయారు చేసి పెట్టాడు శంకర్. 'రోబో' తర్వాత శంకర్ సినిమాల్లో పదును తగ్గుతూ వస్తోందని తెలుసు. కానీ ఐ.. 2.0 సినిమాల్లో కూడా అక్కడక్కడా శంకర్ మార్కు కనిపిస్తుంది. కానీ మూడు గంటల సినిమాలో శంకర్ మెరుపులేవీ లేకుండా అత్యంత సాధారణంగా సాగిపోయిన సినిమా.. భారతీయుడు-2. మూడు దశాబ్దాల శంకర్ కెరీర్లో అట్టడుగున నిలిచే చిత్రం ఇది అనడానికి లేశమాత్రమైనా సంకోచించాల్సిన అవసరమే లేదు. 'భారతీయుడు' సీక్వెల్ ను నిజానికి ఒక్క సినిమాగానే తీయాలనుకున్నాడు శంకర్. కానీ మధ్యలో అది రెండు భాగాలుగా మారింది. శంకర్ సినిమాలంటే ఆటోమేటిగ్గా బడ్జెట్లు పెరగడం కామన్. పైగా 'భారతీయుడు-2' సెట్లో జరిగిన ప్రమాదం.. కొవిడ్ పుణ్యమా అని రెండేళ్లకు పైగా ఆగి బడ్జెట్ తడిసి మోపెడైంది.

# ఒత్తిడిని తగ్గించే ఈ ఆహారాలతో ... గెట్ రిలాక్స్!!



ప్రస్తుత సమాజంలో ఒత్తిడిని ఎదుర్కోవడం ప్రతి ఒక్కరికి అతిపెద్ద టాస్క్ గా మారింది. ఒత్తిడి కారణంగా మధుమేహం, బిపి తోపాటు అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. అందుకే మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి ఒత్తిడి తగ్గించుకోవడానికి ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఒత్తిడితో రోగాలు బిజీ షెడ్యూల్ తో జీవితాన్ని గడపడం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు వంటి అనేక కారణాలతో ఒత్తిడితో చాలామంది ఇబ్బంది పడుతున్నారు. రోగాల పాలవుతున్నారు. ఒత్తిడిని తగ్గించుకోవాలని అనుకునే వారు కొన్ని ఆహార పదార్థాలను తీసుకుంటే ఒత్తిడి నుంచి కాస్త ఉపశమనం దొరుకుతుంది. ఆ ఆహార పదార్థాలు ఏమిటో ప్రస్తుతం మనం తెలుసుకుందాం. టీమిండియా ఖాతాలో మరో విక్టరీ కొత్త దర్శకుడితో దగ్గుబాటి రానా సినిమా..? ఒత్తిడిని తగ్గించే ఆహారాలు ఒత్తిడిని తగ్గించుకోవాలనుకునేవారు చేపలు తినడం మంచిది. చేపలలో ఒమేగా త్రీ ఫ్యాటీ ఆసిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి మెదడు పనితీరును మెరుగుపరిచి, ఒత్తిడిని తగ్గిస్తాయి. సాల్మన్, ట్యూనా, మాకెరాల్ వంటి చేపలను తినడం ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఒత్తిడిని తగ్గించుకోవాలనుకునేవారు ఆకుకూరలు కూడా ఎక్కువ తినాలి. బచ్చలి కూర, పాలకూర వంట ఆకుకూరల్లో విటమిన్ బి కాంప్లెక్స్ పుష్కలంగా ఉంటుంది. ఒత్తిడి తగ్గించేందుకు డార్క్ చాక్లెట్ ఇందులో ఉండే మెగ్నీషియం ఫోలేట్ న్యూరో ట్రాన్స్మిస్టర్ల ఉత్పత్తిలో పాల్గొంటాయి. దీంతో మనకు ఒత్తిడి గణనీయంగా తగ్గుతుంది. ఒత్తిడి నుంచి ఉపశమనం పొందాలనుకునే వారు డార్క్ చాక్లెట్ తినడం మంచిది. డార్క్ చాక్లెట్లో 70% కంటే ఎక్కువగా కోకో ఉంటుంది ఇది రక్తప్రసరణను మెరుగుపరిచి ఒత్తిడిని తగ్గిస్తుంది. ఒత్తిడితో బాధపడేవారు అవకాడో తినడం మంచిది. అవకాడో లో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులతో పాటు ఫైబర్ విటమిన్ బి నాడీ వ్యవస్థను బలపరిచి ఒత్తిడిని తగ్గిస్తాయి. డ్రై ఫ్రూట్స్ తో ఒత్తిడి తగ్గుతుందా ఒత్తిడితో బాధపడేవారు బెర్రీస్ తింటే ఒత్తిడి నుంచి రిలీఫ్ లభిస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలో ఆక్సికరణను మెరుగుపరుస్తాయి. దీనివల్ల ఒత్తిడి తగ్గుతుంది. తీవ్రమైన ఒత్తిడితో బాధపడేవారు బాదంపప్పు, జీడిపప్పు వంటి డ్రై ఫ్రూట్స్ తినడం మంచిది. ఈ డ్రై ఫ్రూట్స్ లో ఆరోగ్యకరమైన కొవ్వులతో పాటు, ఫైబర్, మెగ్నీషియం అధికంగా ఉంటాయి. ఇవి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. నీట్ లో మూకుమ్మడి అక్రమాలు జరిగాయా ? సుప్రీంకు ఐఐటీ మద్రాస్ నివేదిక..! ఒత్తిడి నుండి రిలాక్స్ కావాలంటే ఇవి తాగండి ఇక ఒత్తిడి నుంచి రిలాక్స్ కావాలనుకునే వారు పెరుగు తినడం మంచిది. ఇందులో ఉండే ప్రోబ యాటిన్స్ మన జీర్ణవ్యవస్థను మెరు గుపరుస్తాయి దీని కారణంగా కూడా మనకు ఒత్తిడి తగ్గుతుంది. ఇక గ్రీన్ టీ లో ఎల్ థయమిన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది మన శరీరానికి రిలాక్సేషన్ ఇస్తుంది గ్రీన్ టీ తాగితే కూడా ఒత్తిడి నుంచి ఉపశమనం దొరు కుతుంది. కనుక విపరీతమైన స్ట్రెస్ తో బాధపడేవారు ఒత్తిడిని తగ్గిం చే ఈ ఆహారాలను పానీయాలను ట్రై చేయండి ఆపై రిజల్ట్ మీరే చూడండి.

# మహిళలు మద్యం తాగితే ఎంత మంచిదో తెలుసా..?

మహిళలు మద్యం సేవించడం వల్ల నష్టాలతో పాటు, కొన్ని ఉపయోగాలు కూడా ఉన్నాయి. మద్యపానం యొక్క ప్రభావాలు వ్యక్తిగత ఆరోగ్యం, జన్యుశాస్త్రం, జీవనశైలి మరియు మద్యపానం యొక్క పరిమాణం మరియు ఫ్రీక్వెన్సీ వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటాయి. దక్కన్ క్రానికల్ ఆఫీస్‌పై టీడీపీ దాడి: నారా లోకేష్, జగన్ రియాక్షన్ ఇదే కొన్ని అధ్యయనాలు మితంగా మద్యం సేవించడం వల్ల కొన్ని ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని సూచిస్తున్నాయి, వీటిలో: తిరుమల అన్నప్రసాదంపై టీటీడీ కీలక నిర్ణయాలు యూరిన్ కలర్ మారుతుందా..అయితే మీరు డేంజన్ జోన్‌లో ఉన్నట్టే..? గుండె జబ్బుల ప్రమాదం తగ్గడం: రెడ్ వైన్‌లోని పాలిఫెనోల్స్ గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అయితే, ఎక్కువ మద్యపానం గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుందని గుర్తుంచుకోవడం ముఖ్యం. టైప్ 2 డయాబెటిస్ ప్రమాదం తగ్గడం: మితంగా మద్యం సేవించడం వల్ల టైప్ 2 డయాబెటిస్‌ను అభివృద్ధి చేసే ప్రమాదం తగ్గుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అయితే, ఈ ప్రభావం చిన్నది మరియు అందరికీ వర్తించకపోవచ్చు. ఆల్జీమర్స్ వ్యాధి మరియు డిమెన్షియా ప్రమాదం తగ్గడం: మితంగా మద్యం సేవించడం వల్ల ఆల్జీమర్స్ వ్యాధి మరియు డిమెన్షియా ప్రమాదం తగ్గుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అయితే, ఈ పరిశోధనలు పరిశీలనాత్మకమైనవి మరియు మద్యపానం మరియు మెదడు ఆరోగ్యం మధ్య కారణ సంబంధాన్ని నిరూపించలేవు. తెలంగాణాను హెచ్చరించిన వాతావరణ శాఖ ఎముక సాంద్రత పెరుగుదల: మితంగా మద్యం సేవించడం వల్ల, ముఖ్యంగా మహిళల్లో, ఎముక సాంద్రత పెరుగుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

# బాలయ్య, విశ్వక్ బాటలో బెల్లంకొండ?

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తన 12వ సినిమాతో లుధీర్ అనే కొత్త దర్శకుడిని ఇండస్ట్రీకి పరిచయం చేయబోతున్నారని తెలుస్తోంది ఃఎ: ంబీజాజీనెతి ఆవబని । యువ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ బాలీవుడ్ ప్లాన్స్ బెడిసికొట్టడంతో ఇప్పుడు పూర్తిగా టాలీవుడ్ పైనే ఫోకస్ పెట్టాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా పలు ఆసక్తికరమైన ప్రాజెక్ట్స్ లైన్ లో పెట్టారు. ముందుగా 'టైసన్ నాయుడు' అనే సినిమాని సెట్స్ మీదకు తీసుకొచ్చారు. ఇదొక మాస్ యాక్షన్ ఎంటర్టైనర్. 'భీమ్లా నాయక్' ఫేమ్ సాగర్ కె. చంద్ర దర్శకత్వం వహిస్తున్నారు. ఇది షూటింగ్ దశలో ఉండగానే ఇటీవలే తన తదుపరి చిత్రాన్ని ప్రారంభించాడు. 'చావు కబురు చల్లగా' ఫేమ్ కౌశిక్ పెగళ్ళపాటి 'బీూ 11' సినిమాకి దర్శకుడు. అయితే ఇప్పుడు శ్రీనివాస్ మరో ప్రాజెక్ట్ కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లుగా టాక్ వినిపిస్తోంది.ముంబైలో సూపర్ స్టార్.. ఈ లుక్కుతో ఎక్కడికి? బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తన 12వ సినిమాతో లుధీర్ అనే కొత్త దర్శకుడిని ఇండస్ట్రీకి పరిచయం చేయబోతున్నారని తెలుస్తోంది. స్క్రిప్ట్ నచ్చడంతో గత రెండేళ్లుగా టీమ్‌తో కలిసి ప్రయాణం చేస్తున్న యంగ్ హీరో.. ఈ ఏడాదే ఈ సినిమాని పట్టాలెక్కించాలని భావిస్తున్నారట. ఇది బెల్లంకొండ శ్రీనివాస్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్ తెరకెక్కే సినిమా కానుంది. చందు మహేష్, సాయి శశాంక్ దీనికి నిర్మాతలు. ఈ చిత్రానికి "హైందవ" అనే టైటిల్‌ని పరిశీలిస్తున్నారట. సినీ వర్గాల్లో వినిపిస్తున్న టాక్ ప్రకారం ఈ మూవీలో శ్రీనివాస్ ఒక అఘోరా పాత్రలో కనిపించనున్నారని తెలుస్తోంది. ంశ్రీబనీ ఖీవజీట - అంబానీ పెళ్లిలో కళ్లన్నీ ఈ హీరోయిన్‌పైనే! సాయి శ్రీనివాస్ హీరోగా నిలదొక్కుకోడానికి వేటికవే ప్రత్యేకమైన జోనర్స్ లో సినిమాలు చేస్తున్నారని అర్థమవుతోంది. 'టైసన్ నాయుడు'లో పోలీసాఫీసర్ గా, మునుపెన్నడూ చూడని యాక్షన్ ప్యాక్ రోల్ లో కనిపించబోతున్నారు. అలానే షైన్ స్క్రీన్స్ బ్యానర్ లో కౌశిక్ తో చేస్తున్న సినిమా ఒక హారర్ మిస్టరీ. ఇందులో అతని క్యారక్టర్ కొత్తగా ఉండబోతోంది. ఈ క్రమంలో 'బీూ 12' చిత్రంలో అఘోరా పాత్రలో నటించే సాహసం చేస్తున్నట్లుగా టాక్ వినిపిస్తోంది. ఇంతకముందు 'అఖండ' సినిమాలో నందమూరి బాలకృష్ణ అఘోరా గెటప్ లో కనిపించి అందరినీ ఆశ్చర్య పరిచారు. త్వరలో 'అఖండ 2' తో మరోసారి అఘోరాగా తిరిగి రాబోతున్నారు. అలానే యువ హీరో విశ్వక్ సేన్ సైతం 'గామి' మూవీలో అఘోర పాత్ర పోషించి ఆకట్టుకున్నారు. ఇలా మన హీరోలు అలాంటి వైవిధ్యమైన పాత్రల్లో నటించిన సినిమాలు ఆడియన్స్ ను ఆకట్టుకోవడమే కాదు, బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలు సాధించాయి.

## అందానికే మరో అందం....






# గౌతమ్ గంభీర్ ప్రపోజల్ రిజక్ట్.. ఊహించని షాకిచ్చిన బీసీసీఐ.. అదేంటంటే?

టీ20 ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన తర్వాత టీమ్‌ఇండియాకు కొత్త ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ ఎంట్రీ ఇచ్చాడు. ఇక ఇదే క్రమంలో సహాయక సిబ్బంది నియామకానికి రంగం సిద్ధమైంది.దీనికి సంబంధించిన జాబితాను గంభీర్ సిద్ధం చేశాడు. అయితే, ఇక్కడే ఓ చిక్కు వచ్చి పడింది. దీంతో అప్పుడే బీసీసీఐకి, గౌతమ్ గంభీర్‌కు ఘర్షణ లాంటి వాతావరణం మొదలైంది. గంభీర్ చెప్పిన ప్రతిపాదన నచ్చని బీసీసీఐ.. ఆయనకు బిగ్ షాక్ ఇచ్చింది. కాగా, గంభీర్ తన సహాయక సిబ్బందిలో మాజీ పాకిస్తాన్ కోచ్‌ని నియమించాలని ఃఅఅని కోరుతున్నాడు. పాకిస్థాన్ టీమ్‌కి కోచ్‌గా ఉన్న మోర్నీ మోర్కెల్‌ను టీమిండియా బౌలింగ్ కోచ్‌గా చేయాలనుకుంటున్నాడు. మోర్కెల్ పేరు వచ్చిన వెంటనే కలకలం రేగింది. ఎందుకంటే ఒక నివేదిక ప్రకారం, బోర్డు కేవలం భారతీయులనే సహాయక సిబ్బందిలో ఉంచాలని కోరుకుంటుంది. అందుకే జాంటీ రోడ్స్‌ను తీసుకురావాలనే గంభీర్ డిమాండ్‌ను తిరస్కరించింది. మోర్కెల్ పేరు తెరపైకి రావడంతో, బౌలింగ్ కోచ్ రేసు కూడా చాలా ఉత్కంఠగా మారింది.గంభీర్ జాబితాలో మోర్కెల్ పేరు రావడంతో చర్చ జోరందుకుంది. దక్షిణాఫ్రికాకు చెందిన వెటరన్ బౌలర్ మోర్కెల్ నవంబర్ 2023 వరకు పాకిస్థాన్ జట్టుకు బౌలింగ్ కోచ్‌గా ఉన్నాడు. వినిపిస్తున్న వార్తల ప్రకారం, మోర్కెల్ కాకుండా, గంభీర్ కోరికల జాబితాలో మరికొన్ని పేర్లు ఉన్నాయి. గంభీర్ ఎంట్రీ తర్వాతే బౌలింగ్ కోచ్ పేరుపై బీసీసీఐ తుది నిర్ణయం తీసుకుంటుంది. టీమ్ ఇండియా తొలి బౌలింగ్ కోచ్ పరాస్ మాంబ్రే. ఈయన కోచింగ్‌లో బౌలర్లు ప్రపంచకప్‌లో అద్భుతాలు చేశారు. గంభీర్ పదవీకాలంలో ఈయన స్థానంలో ఎవరు వస్తారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.అయితే, దీనికి ముందు బీసీసీఐ గంభీర్ రెండు డిమాండ్లను తిరస్కరించింది. ఒక నివేదిక ప్రకారం, గంభీర్ జాంటీ రోడ్స్‌ను టీమిండియా ఫీల్డింగ్ కోచ్‌గా చేయాలని కోరుకున్నాడు. అయితే, బోర్డు మాత్రం కేవలం భారతీయులనే సహాయక సిబ్బందిలో ఉంచాలని కోరుతోంది. గతంలో ఈ పోస్టుకు వినయ్ కుమార్ పేరు కూడా తెరపైకి వచ్చినప్పటికీ ఆయన పేరుపై బోర్డు ప్రత్యేక ఆసక్తి చూపలేదు.ఇలాంటి పరిస్థితుల్లో టీం ఇండియా ఫీల్డింగ్ కోచ్‌గా టి దిలీప్ కొనసాగుతారని, గంభీర్‌తో కలిసి పని చేస్తారని భావిస్తున్నారు. ఇప్పుడు బీసీసీఐ బౌలింగ్ కోచ్ కోసం విదేశీ కోచ్‌ని తీసుకువస్తుందా లేదా మాంబ్రే స్థానంలో భారతీయుడిని తీసుకుంటుందా అనేది చూడాలి.




# ఆడకుండానే ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి భారత్ ఔట్.. ఆ జట్టుకు మాత్రం భారీగా ప్రయోజనం.. ఎందుకో తెలుసా?

ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించి ఐసీసీ ముందు పెద్ద సమస్య తలెత్తింది. ఒకవేళ టీమిండియా పాకిస్తాన్‌లో ఆడటానికి నిరాకరిస్తే, భారత్ లేకుండా ఈ టోర్నమెంట్ నిర్వహించడానికి ఐసీసీ సిద్ధంగా ఉండదు.ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ వచ్చే ఏడాది ఫిబ్రవరిలో పాకిస్థాన్‌లో జరగనుంది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు టోర్నమెంట్ ప్రతిపాదిత షెడ్యూల్‌ను ఎఅఅకి సమర్పించింది. మొత్తం టోర్నమెంట్ మూడు స్టేడియంలలో జరుగుతుందని పీసీబీ ప్రకటించింది. ఛాంపియన్స్ ట్రోఫీని కరాచీ, రావల్పిండి, లాహోర్‌లలో నిర్వహించవచ్చు.అయితే, ఛాంపియన్స్ ట్రోఫీ ఆడటానికి టీమిండియా పాకిస్తాన్‌కు వెళ్లదని భారత క్రికెట్ బోర్డు నుంచి వినిపిస్తున్న . ఇలాంటి పరిస్థితుల్లో భారత్-పాకిస్థాన్ మధ్య క్రికెట్‌కు సంబంధించి మళ్లీ వివాదాలు మొదలయ్యాయి. ఛాంపియన్స్ ట్రోఫీ ఆడేందుకు భారత జట్టు పాకిస్థాన్‌కు వెళ్లకపోతే, ఐసీసీ పెద్ద నష్టాన్ని చవిచూడాల్సి రావచ్చు. అలాగే, శ్రీలంక క్రికెట్ జట్టుకు ప్రయోజనం చేకూరుతుంది.ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించి ఐసీసీ ముందు పెద్ద సమస్య తలెత్తింది. ఒకవేళ టీమిండియా పాకిస్తాన్‌లో ఆడటానికి నిరాకరిస్తే, భారత్ లేకుండా ఈ టోర్నమెంట్ నిర్వహించడానికి ఐసీసీ సిద్ధంగా ఉండదు. ఎందుకంటే ఇది టోర్నమెంట్ బ్రాండ్ విలువను తగ్గిస్తుంది. ఇది ఫ్లాప్ టోర్నమెంట్ అని నిరూపించుకోవచ్చు.అయితే ఐసీసీకి మరో ఆప్షన్ కూడా ఉంటుంది. గత సంవత్సరం, ఆసియా కప్‌ను పాకిస్తాన్‌లోనే నిర్వహించాల్సి ఉంది. అయితే, ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఈ టోర్నమెంట్‌ను హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించింది. ఇక్కడ భారత జట్టు తన అన్ని మ్యాచ్‌లను శ్రీలంకలో ఆడింది. కొన్ని మ్యాచ్‌లు పాకిస్తాన్‌లో కూడా నిర్వహించారు. ఎఅఅ కూడా అదే ప్రణాళికతో ఛాంపియన్స్ ట్రోఫీని నిర్వహించవచ్చు. కానీ పాకిస్తాన్ క్రికెట్ బోర్డు హైబ్రిడ్ మోడల్‌కు అనుకూలంగా లేదు. అందుకే ఈ సమస్య మరింత వేడెక్కింది.ఛాంపియన్స్ ట్రోఫీలో భారతదేశం పాల్గొనకపోతే, శ్రీలంక క్రికెట్ జట్టు దాని నుంచి నేరుగా ప్రయోజనం పొందుతుంది. ఆతిథ్య పాకిస్తాన్‌తో సహా 7 ఐసీసీ ర్యాంకింగ్ జట్లు 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొంటాయని, ఇందులో శ్రీలంక పేరు చేర్చబడలేదు. ఇటువంటి పరిస్థితిలో, ఎఅఅ మొత్తం టోర్నమెంట్‌ను పాకిస్తాన్‌లో నిర్వహించాలని నిర్ణయించుకుంటే, అప్పుడు టీమిండియా పాల్గొనలేకపోతుంది.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY BYAGAL SRINIVAS, PRINTED AT S.S. PRINTERS & FILE MAKERS, PUS ALAGALLY, JAWAHAR ROAD, Town & Dist.NIZAMABAD- 503001, TELANGANA STATE, PUBLISHED AT H.NO: 6-11-174/1, NAMDEVWADA, Town & Dist. NIZAMABAD, TELANGANA STATE - 503001.EDITOR: BYAGAL SRINIVAS.